RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 27 మే 2026 బుధవారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:302

# సిబ్బంది జీతాలు ఒక్కరోజు ఆలస్యమైనా ఊరుకునేది లేదు





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో ముగిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
సమీక్షలో అధికారులకు పలు కీలక సూచనలు చేసిన సీఎం
సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
రాష్ట్రంలోని 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతీ నెలా మొదటి తారీఖునే జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలి
ఐఏఎస్ అధికారులకు నెల నెలా సమయానికి జీతాలు అందినట్లే గ్రామ పంచాయతీ సిబ్బందికి కూడా అలాగే జీతాలు అందాలి
సిబ్బంది జీతాలు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతీ నెలా రూ.50 కోట్లు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం.
ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ అనే తేడా లేకుండా ప్రభుత్వంలోని అన్ని శాఖల పరిధిలోని ఉద్యోగులకు మొదటి తారీఖునే జీతాలు అందేలా చూడాలి
సిబ్బంది జీతాలు ఒక్కరోజు ఆలస్యమైనా ఊరుకునేది లేదు
స్వంత ఆదాయంపై గ్రామపంచాయతీల స్వతంత్రతను నిర్వీర్యం చేస్తూ గత ప్రభుత్వం తొలగించిన నిబంధనను పునరుద్ధరించేందుకు అంగీకారం
తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 70(3) ప్రతిపాదిత సవరణ ప్రకారం గ్రామ పంచాయతీ స్వంత ఆదాయాన్ని (Own Source Revenue) ట్రెజరీ ఖాతాలో కాకుండా బ్యాంకు ఖాతాలో జమ చేసే విధంగా సవరణ చేయాలని ఆదేశం
పెన్షన్ల పంపిణీ విధానంపై కీలక ఆదేశాలిచ్చిన సీఎం పోస్టల్ శాఖ ద్వారా అందజేస్తున్న ప్రస్తుత విధానాన్ని మార్చి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని ఆదేశించిన సీఎం అర్హులకే పెన్షన్లు అందేలా చూడాలి
ఓటర్ ఐడీ, ఆధార్, SEEEPC డేటా ఆధారంగా పెన్షన్లను స్ట్రీమ్ లైన్ చేయాలి
కొత్తగా అందించే పెన్షన్లలో ఒంటరి మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.
హాజరైన మంత్రి సీతక్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ౹ా=ఽ=ణ స్పెషల్ సీఎస్ దానకిషోర్, కమిషనర్ డి.దివ్య, ఉన్నతాధికారులు.

## రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం-
## సింధు జలాలు పూర్తిగా వినియోగంలోకి!


వార్తా 2 లో

## ఇద్దరు సీనియర్ మావోయిస్టుల లొంగుబాటు




హైదరాబాద్ఇద్దరు సిపిఐ (మావోయిస్టు) అత్యంత సీనియర్ నేత, సెంట్రల్ కమిటీ సభ్యుడు (అఅఓ) మరియు బీహార్-జార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీ (ఃఏ౦అ) కార్యదర్శి పసునూరి నరహరి ఏ విశ్వనాథ్ ఏ సలై దా, మరియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు (౯అఓ), మేదర దానమ్మ ఏ లత ఏ పూనం ఏ జోబా నిషేధిత సిపిఐ (మావోయిస్టు) పార్టీని వీడి తెలంగాణ పోలీసుల ఎదుట జన జీవన స్రవంతిలో కలిసారు.

తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ ఎదుట, కేంద్ర కమిటీ సభ్యుడు (అఅఓ) , బీహార్-జార్ఖండ్ ప్రత్యేక ప్రాంతీయ కమిటీ (ఃఏ౦అ) కార్యదర్శి న పసునూరి నరహరి ఏ విశ్వనాథ్ ఏ సలై దా; మరియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు (౯అఓ) మేదర దానమ్మ ఏ లత ఏ పూనమ్ ఏ జోబా లు జన జీవన స్రవంతిలో చేరడంతో, సిపిఐ (మావోయిస్టు) పార్టీకి ఒక పెద్ద ఎదురుదెబ్బ గా పోలీసులు భావిస్తున్నారు. ఆ పార్టీకి మిగిలి ఉన్న ఏకైక తూర్పు ప్రాంతీయ బ్యూరో (ఇఖీః) కూడా పతనం అంచుకు చేరింది.

## ఆఫ్రికా నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా: దామోదర రాజనర్సింహ




హైదరాబాద్, మే 26: ఎబోలా వైరస్‌పై తెలంగాణ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎబోలా కేసులు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ఎబోలా లక్షణాలు ఉన్న వారిని గుర్తించలేదని పేర్కొన్నారు. ఎబోలాపై రాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించిందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కట్టుదిట్టమైన స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నామని వివరించారు. ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.
డీఆర్సీ, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్కానింగ్ చేస్తున్నామన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యేక వైద్య బృందాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో 10 పడకల ఐసోలేషన్ వార్డు ఇప్పటికే సిద్ధంగా ఉంచామన్నారు. డాక్టర్ సునీల్ కుమార్ నోడల్ అధికారిగా నియామించినట్లు చెప్పారు. అనుమానితుల సాంపుల్స్‌ను మహారాష్ట్ర పుణేలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (చీ×ఎ)కి పంపామన్నారు.
విదేశాల నుంచి 58 మంది ప్రయాణికులు హైదరాబాద్‌కు చేరుకున్నారన్నారు. వారిలో ఎవరికీ ఎబోలా లక్షణాలు లేవని తెలిపారు. 58 మందిని 21 రోజుల పాటు హోమ్ ఐసోలేషన్‌లో అధికారులు ఉంచారని గుర్తు చేశారు. 108 అంబులెన్స్‌లను 24 గంటలు సిద్ధంగా ఉంచామని చెప్పారు. అన్ని ప్రభుత్వాసుపత్రులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు.
ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ ప్రోటోకాల్స్ కచ్చితంగా అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులను ఈ సందర్భంగా మంత్రి హెచ్చరించారు. ప్రజారోగ్య రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు.

# ‘ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక’ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### ఇంటింటి సర్వేతో ‘ఇందిరమ్మ కుటుంబ జీవితం బీమా’
### సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లు
### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి నిర్ణయం





రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడంతో, దాని ముగింపు వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కెబినెట్ సబ్ కమిటి అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి సమావేశం జరిగింది. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు పాల్గొన్నారు.
12 రోజుల పాటు విభిన్న కార్యక్రమాలు
?గ్రామ సభ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ఇప్పటివరకు నిర్వహించిన “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమాల ప్రగతిని సమీక్షించిన కేబినెట్ సబ్ కమిటి రాబోయే రోజుల్లో ప్రజా భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జూన్ 02 నుండి 12 వరకు నిర్వాహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా ‘పర్యావరణ వారోత్సవం’, రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, మహిళా-శిశు రక్షణ, గృహ నిర్మాణం, పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, పునర్వినియోగ శక్తి (గ్రీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశం చేశారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు.
?ప్రతి కుటుంబానికి ‘ఇందిరమ్మ బీమా’ రక్షణ
రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘ఇందిరమ్మ కుటుంబ జీవితం బీమా’ పథకం అమలుపై కేబినెట్ సబ్ కమిటి సుదీర్ఘంగా చర్చించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పునరుద్ఘాటించారు.
బీమా పథకం కీలక నిర్ణయాలు:
?రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా సమగ్ర గృహ స్థాయి డేటా సేకరణ జరపాలి. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే వారి కోసం ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంపులు) ఏర్పాటు చేయాలి. పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన ‘లోగో’ను రూపకల్పన చేయనున్నారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ఈ లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించనున్నారు.
?ఈ మేరకు అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ రావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిజిపి సి.వి ఆనంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజు, నవీన్ మిత్తల్, వాణి ప్రసాద్, దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్ కుమార్ సుల్తానీయా, గౌరవ్ ఉప్పల్, తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

ప్రజాబలం

27 మే 2026 బుధవారం

## రూపాయి పతనం... ఎవరికి భారం...

అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో భారత రూపాయి విలువ తీవ్రంగా పతనం అవుతోంది. దీంతో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఇక రూపాయి పథనం విదేశాల్లో చదువుతున్న లక్షలాది భారతీయ విద్యార్థుల జీవితాలను గణనీయంగా ప్రభావితం చేస్తోంది. 'టూ గుడ్ టు గో' అనే యాప్‌లో ఆఖరి నిమిషంలో దొరికే ఈ ఆహారం కోసం విద్యార్థులుగా తాము స్టోర్లకు పరుగు పెట్టాలని, ఒక్క క్షణం ఆలస్యమైనా మరొకరు దాన్ని సొంతం చేసుకుంటారని మాన్వి కోలి చెబుతోంది. లండన్‌లోని కింగ్స్ కాలేజీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఈ ఏడాది మార్చిలో భారత్‌కు తిరిగి వచ్చిన ఆమె, సుమారు మూడు నెలల పాటు ఇలా గడువు ముగియడానికి సిద్ధంగా ఉన్న ఆహారంతోనే కడుపు నింపుకున్నానని చెప్పింది. అప్పుడు డాలర్‌తో రూపాయి విలువ 93 దాటగా, ఇప్పుడు 95 దాటి ఎప్పుడైనా 100 మార్కును తాకొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రూపాయి పతనం విదేశీ విద్యార్థుల జీవితాలను ఎంత కఠినంగా మార్చిందో మాన్వి మాటలు అద్దం పడుతున్నాయిప్రస్తుతం ఒక డాలర్‌కు 95?96 రూపాయలుగా ఉంది. ఇదియూఎస్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఫీజు, హాస్టల్, జీవన వ్యయాలను భారీగా పెంచేసింది. డిస్కౌంట్ ఆహారం కొనడం, దూరాలు నడవడం, టాప్?అప్ లోన్లు తీసుకోవడం, కొందరు స్టేషన్లలో శుభ్రతా పనులు చేయడం వంటి చర్యలు సాధారణమవుతున్నాయి. 2025లో సుమారు 12 లక్షలకు పైగా భారతీయ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు. అయినప్పటికీ, రూపాయి బలహీనత వల్ల ఖర్చులు 5?10 శాతం పెరగడంతో చాలా మంది తమ బడ్జెట్‌ను పునరాలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. యూఎస్‌లో 40 వేల డాలర్ల సెమిస్టర్ ఫీజు కొన్ని సంవత్సరాల క్రితం 30 లక్షలు రూపాయలు అయితే, ప్రస్తుతం దాదాపు 38 నుంచి 40 లక్షల రూపాయలకు చేరుతోంది. ఇది మధ్యతరగతి కుటుంబాలకు భారీ ఎత్తున ఒత్తిడి తెస్తోంది. చాలా మంది విద్యార్థులు ఎడ్యుకేషన్ లోన్లపై ఆధారపడి చదువుతున్నందున, రూపాయి పతనం రుణ మొత్తాన్ని పెంచుతోంది. సెమిస్టర్?వారీ ఫీజు చెల్లింపుల సమయానికి అసలు లోన్ సరిపోకపోవడంతో టాప్?అప్ లోన్లు తీసుకోవాల్సి వస్తోంది. దీంతో వడ్డీ భారం కూడా పెరుగుతోంది. జీవన వ్యయాలు (ఆహారం, రవాణా, పుస్తకాలు) కూడా డాలర్/పౌండ్ ఆధారితమైనందున, నెలవారీ ఖర్చులు గణనీయంగా ఎగిస్తున్నాయి. విదేశాల్లో ఉన్న యువతలో చాలా మంది తమ ఖర్చులను తగ్గించుకోవడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తున్నారు. ఎక్స్‌పైరీ డేట్ దగ్గరలో ఉన్న ఆహారాన్ని డిస్కౌంట్ ధరలకు కొనుగోలు చేయడం, యూనివర్సిటీ క్యాంపస్ నుంచి దూరంగా ఉంటూ కాలినడకన వెళ్లడం, పార్ట్?టైమ్ జాబ్స్ (కొన్ని సందర్భాల్లో శుభ్రతా పనులు కూడా) చేయడం సాధారణం అవుతోంది. ఇది వారి చదువు, ఆరోగ్యం, మానసిక స్థితిని కూడా ప్రభావితం చేస్తోంది. ఈ పరిస్థితి మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులను మరింత ఎక్కువగా బాధిస్తోంది. తల్లిదండ్రులు ఇంట్లో ఇతర ఖర్చుల మధ్య ఈ భారాన్ని మోయాల్సి వస్తోంది. రూపాయి పతనానికి అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరలు, డాలర్ బలం, విదేశీ ఇన్వెస్టర్ల నమ్మకం, వాణిజ్య లోటు వంటి అనేక కారణాలు ఉన్నాయి. దీని ప్రభావం విదేశీ విద్య మీద మాత్రమే కాక, దేశంలోని దిగుమతులు, ద్రవ్యోల్బణం, సాధారణ ప్రజల జీవన వ్యయం మీద కూడా పడుతోంది. విదేశీ విద్యపై ఆధారపడటం సవాళ్లను ఈ పరిస్థితి ఎత్తి చూపుతోంది. ఒకవైపు ప్రపంచ స్థాయి విద్య కోసం వెళ్తున్న యువత, మరోవైపు ఆర్థిక అస్థిరత వల్ల కలిగే కష్టాలు. ఇది దేశానికి పెద్ద సవాల్. రూపాయి పతనం ఒక ఆర్థిక సూచిక మాత్రమే కాదు. విదేశీ విద్య అనగానే అందరూ ఊహించుకునే రంగుల ప్రపంచానికి, వాస్తవ పరిస్థితులకు ఏమాత్రం పొంతన ఉండటం లేదు. రూపాయి విలువ పడిపోతుండటంతో భారతీయ విద్యార్థులు కనీస అవసరాల కోసం తీవ్రంగా బడ్జెట్ వేసుకోవాల్సి వస్తోంది. పార్ట్‌టైమ్ ఉద్యోగాలతో పాటు డిపార్ట్‌మెంటల్ స్టోర్లు, రైల్వే స్టేషన్లలో ఫ్లోర్ క్లీనింగ్ వంటి పనులు చేయడం, రోజుకు ఒక్కపూట భోజనంతో సరిపెట్టుకోవడం, కొన్నిసార్లు పస్తులుండటం వంటివి సాధారణమయ్యాయి. డిస్కౌంట్లు, రేషన్ సరుకులు, కిరాణా బిల్లులను జాగ్రత్తగా పంచుకోవడం వారి దైనందిన జీవితంలో భాగమైంది. ప్రజా రవాణా, ఖరీదైన క్యాబ్ రైడ్‌లకు బదులుగా కిలోమీటర్ల కొద్దీ నడవడం పరిపాటిగా మారింది"విదేశాల్లో చదువుకునే అవకాశం వచ్చిన ప్రతి ఒక్కరూ సంపన్న కుటుంబం నుంచి రారు. స్కాలర్‌షిప్‌లపై వచ్చేవారు, తల్లిదండ్రులు ఇళ్లు తాకట్టు పెట్టి చదివించే మధ్యతరగతి కుటుంబాల వారే ఎక్కువ" అని మహారాష్ట్రకు చెందిన మాన్వి వివరించారు. ఎడ్యుకేషన్ లోన్ తీసుకుని చదివిన ఆమె, బడ్జెట్ వేసుకునేటప్పుడు రూపాయి విలువ మార్పును పరిగణనలోకి తీసుకోకపోవడం పెద్ద తప్పని అన్నారు. "నేను భారత్ విడిచి వెళ్లినప్పుడు డాలర్ విలువ రూ. 85 ఉంటే, తిరిగి వచ్చేసరికి రూ. 93కి చేరింది" అని ఆమె తెలిపారురూపాయి పతనం విద్యార్థులపై రెండు రకాలుగా ప్రభావం చూపుతోంది. మొదటిది, ట్యూషన్ ఫీజులు, నివాస ఖర్చులు రూపాయిలలో పెరిగిపోవడం. రెండోది, భారత్‌లో తీసుకున్న విద్యా రుణాలు సరిపోకపోవడం. చాలా విదేశీ యూనివర్సిటీలు సెమిస్టర్ల వారీగా ఫీజులు వసూలు చేస్తాయి. రూపాయి విలువ పడిపోవడంతో, తర్వాతి సెమిస్టర్లకు కట్టాల్సిన ఫీజుకు పాత లోన్ సరిపోవడం లేదు. దీంతో కుటుంబాలు అదనపు భారాన్ని మోయలేక 'టాప్-అప్ లోన్లు' తీసుకోవాల్సి వస్తోంది. ఇది వేలాది యువతల కలలు, కుటుంబాల త్యాగాలు, దేశ భవిష్యత్తుపై పడుతున్న ఒత్తిడి. విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థులు కేవలం వ్యక్తులు కాదు వారు దేశ మేధా సంపద. వారి కష్టాలను తగ్గించడం, దేశీయ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, ఆర్థిక స్థిరత్వం కోసం సమగ్ర విధానాలు రూపొందించడం ద్వారా మాత్రమే ఈ సవాలును అవకాశంగా మార్చుకోవచ్చు. ఈ ఆర్థిక ఒత్తిడి విద్యార్థుల చదువుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోందని కార్నెగీ మెల్లన్ యూనివర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్ అనీషా గుప్తా అన్నారు. "పూట గడవడమే కష్టంగా ఉన్నప్పుడు, చదువుపై ఎలా దృష్టి పెట్టగలరు? నిరంతరం ఖర్చుల గురించి ఆలోచిస్తూ ఒత్తిడికి గురైతే, అకడమిక్‌గా రాణించడం అసాధ్యం" అని ఆమె స్పష్టం చేశారు. ఒకే గదిలో నలుగురైదుగురు సర్దుకుపోవడం, భోజనం మానేయడం వంటివి పాశ్చాత్య దేశాల్లోని వారికి షాకింగ్‌గా ఉంటాయని, కానీ ఇక్కడ ఇదే వాస్తవమని ఆమె తెలిపారు. డాలర్‌కు రూపాయి విలువ 100కు చేరువ కావడం కేవలం ఆర్థిక గణాంకం కాదు. ఇది విదేశాల్లోని లక్షలాది మంది భారతీయ విద్యార్థుల ఆకలిని, వారి కుటుంబాల ఆందోళనను, వారి భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితిని ప్రతిబింబిస్తోంది. మెరుగైన భవిష్యత్తు కోసం దేశం విడిచి వెళ్లిన వారి కలలను కరెన్సీ కష్టాలు కబళిస్తున్నాయి.

## రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం- సింధు జలాలు పూర్తిగా వినియోగంలోకి!

న్యూ డిల్లి మే 26 : పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన కొన్ని నెలల తర్వాత, నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం ఇప్పుడు చినాబ్ నదికి సంబంధించిన రెండు ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇవి భారత్?కు తన సొంత నీటి వనరుల వినియోగాన్ని బలోపేతం చేయడంతో పాటు ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌కు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రాజెక్టుల్లో ఒకటి హిమాచల్‌లో ఒక కీలకమైన సొరంగ ప్రాజెక్టు. దీనిని సరిగ్గా దశాబ్దం క్రితం అదే రాష్ట్రానికి చెందిన ఒక పరిశోధకుడు ప్రతిపాదించారు. ఈ క్రమంలోనే కేంద్రం ఆమోదించిన ప్రాజెక్టులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

కేంద్రం ఆమోదం తెలిపిన వాటిలో ఒకటి హిమాచల్ ప్రదేశ్‌లోని చినాబ్-బియాస్ లింక్ టన్నెల్ ప్రాజెక్ట్. దీని అంచనా వ్యయం రూ. 2352 కోట్లు. ఈ ప్రాజెక్ట్ కింద చినాబ్ నది నీటిని ఒక సొరంగం ద్వారా బియాస్ నదిలోకి మళ్లిస్తారు. చినాబ్ నీరు భారత్?కు చెందినప్పటికీ, సింధు జలాల ఒప్పందం కారణంగా గతంలో పాకిస్థాన్‌కు ప్రవహించేది. అయితే ఆ ఒప్పందాన్ని నిలిపివేసిన తర్వాత ఈ కొత్త ప్రాజెక్ట్ ద్వారా భారత్? ఇప్పుడు ఆ నీటి నుంచి ప్రయోజనం పొందుతుందని నిపుణులు భావిస్తున్నారు.

ఇక రెండో ప్రాజెక్ట్ జమ్మూ కశ్మీర్‌కు సంబంధించినది. ఇందులో భాగంగా సలాల్ డ్యామ్ ప్రాజెక్ట్ వద్ద పూడికతీత పనులు చేపడతారు. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ. 268 కోట్లు. మొత్తం రూ. 2600 కోట్లకు పైగా విలువైన ఈ రెండు ప్రాజెక్టుల వల్ల హిమాచల్ ప్రదేశ్‌కు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడుతున్నారు. బియాస్ నది నిరంతరం ప్రవహించడంతో విద్యుత్ ఉత్పత్తి పెరిగి ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న హిమాచల్?కు లాభం జరిగే అవకాశం ఉందని తెలిపారు.

ప్రాజెక్ట్ పూర్తి వివరాలు

చినాబ్- బియాస్ అనుసంధాన సొరంగ ప్రాజెక్ట్ హిమాచల్ ప్రదేశ్?లోని లాహౌల్-స్పితి గిరిజన జిల్లాలో రానుంది. నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (చీనూజ) చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో 8.7 కిలోమీటర్ల పొడవైన సొరంగం నిర్మాణం కూడా ఉంటుంది. ఇది పూర్తయిన తర్వాత చినాబ్ బేసిన్‌లోని అదనపు నీటిని హిమాచల్‌లోని బియాస్ నది వ్యవస్థలోకి మళ్లిస్తారు. ఈ సొరంగం రెండు బేసిన్‌ల మధ్య నదులను అనుసంధానించే ప్రాజెక్ట్?లో కీలకం. చినాబ్ ఉపనది అయిన చంద్రభాగ నది నుంచి నీటిని జల నిర్మాణాలు, సొరంగాల ద్వారా బియాస్ బేసిన్ వైపు మళ్లిస్తారు. ఈ ప్రాజెక్టులో భాగంగా లాహౌల్ లోయలో చంద్ర నదిపై 19 మీటర్ల ఎత్తైన బ్యారేజీని నిర్మించే ప్రతిపాదన కూడా ఉంది. దీని మళ్లింపు కేంద్రం కోక్సర్ గ్రామం సమీపంలో ఉంటుంది.

హిమాచల్‌కు చెందిన నిపుణుడి కృషి

చినాబ్ ఉపనది చంద్రభాగ నదికి సంబంధించిన ఒక ఆలోచనను సెంటర్ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రవీణ్ శర్మ ప్రతిపాదించారు. పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందంలో మార్పుల కోసం నిరంతరం పోరాడుతున్న ఆయన, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా తన ప్రతిపాదనలతో ప్రధానమంత్రి కార్యాలయానికి (పీఎంఓ), జలవనరుల మంత్రిత్వ శాఖకు సమర్పించారు.

తాజాగా ఈ రెండు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలపడంతో హిమాచల్ నిపుణుడి ఆలోచనకు రూపం దాల్చింది

"చినాబ్, వితస్తా (జీలం) నదులు భారతదేశంలోనే ఉద్భవిస్తాయి. సింధు జలాల ఒప్పందం అనేది ఆచరణ సాధ్యం కానిది. ఇది భారత్? తన సొంత జలవనరులను పూర్తిగా వినియోగించుకోకుండా అడ్డుకుంది. పహల్గాం దాడి తర్వాత భారత్? ఆ ఒప్పందాన్ని నిలిపివేసి సరైన పని చేసింది. ముఖ్యంగా అంతర్జాతీయ ఒత్తిడికి లొంగలేదు." అని ప్రవీణ్? శర్మ అన్నారు. 2016లో తాను రాసిన ఒక వివరణాత్మక వ్యాసం ద్వారా ఈ ఒప్పందంపై కేంద్రం దృష్టిని మొదటిసారిగా వెళ్లిందని శర్మ చెప్పారు. పంజాబ్, హరియాణల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న సట్లెజ్-యమునా లింక్ (ఈూ) వివాదానికి కూడా ఆయన ఈ ప్రాజెక్టును ప్రస్తావించారు. "భాక్రా డ్యామ్‌లో తగినంత నీరు అందుబాటులో ఉంటేనే ఈూ కాలువ సరిగ్గా పనిచేయగలదు. లాహౌల్-స్పితిలోని చంద్రభాగ నది నుంచి నీటిని ఒక సొరంగం ద్వారా బియాస్‌లోకి మళ్లించినట్లయితే ఇది సాధ్యమవుతుంది." అని అన్నారు.

చంద్రభాగ నదీ పరివాహక ప్రాంతం 11,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని శర్మ అంచనా వేశారు.

లాహౌల్‌లోని ఛత్రు వద్ద ఒక చిన్న ఆనకట్ట నిర్మించి చంద్ర నదిని మనాలి వైపు మళ్లిస్తే, 700 మీటర్ల ఎత్తులో కేవలం 8 కిలోమీటర్ల సొరంగం ద్వారానే 3,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని వివరించారు.

## యువత ప్రాచీన సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవాలి: కలెక్టర్ రాజర్షిషా





**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** యువత పాశ్చాత్య సంస్కృతి వైపు మొగ్గు చూపుతున్న ప్రస్తుత తరుణంలో.. మన ప్రాచీన సాంప్రదాయ సంగీత, నృత్య కళలను కలదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'శ్రీ వెంకటేశ్వర సంగీత నాట్య కళానిలయం' ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగీతం, నృత్యం వంటి లలిత కళలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాదని, అవి మానసిక ప్రశాంతతను ఇవ్వడంతో పాటు విద్యార్థులలో క్రమశిక్షణ, ఏకాగ్రత, సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు ఇలాంటి సృజనాత్మక రంగాల్లో రాణించడం ఎంతో ఉత్తమమని పేర్కొన్నారు. జిల్లాలోని ఎంతోమంది నూతన ప్రతిభావంతులను గుర్తించి, వారికి శాస్త్రీయ సంగీతం, నృత్యాలలో నాణ్యమైన శిక్షణ ఇస్తూ అద్భుతమైన వేదికలను కల్పిస్తున్న శ్రీ వెంకటేశ్వర సంగీత నాట్య కళానిలయం నిర్వాహకుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ సంస్కృతికి, కళలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలోని స్థానిక కళాకారులను ప్రోత్సహించడానికి, ప్రాచీన కళలను ఆదరించడానికి జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాలా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల్లో దాగి ఉన్న అంతర్గత ప్రతిభను గుర్తించి, వారిని సాంస్కృతిక రంగాల వైపు నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు.

అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులకు ఆయన మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, కళానిలయం నిర్వాహకులు, స్థానిక కళాకారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హుండీల లెక్కింపు శ్రీశైల దేవస్థానం

ఈ రోజు జరిగిన శ్రీశైల దేవస్థానం హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 5,28,37,281/- లు నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 33 రోజులలో (23.04.2026 నుండి 25.05.2026 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 96 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు, 3 కేజీల 780 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 321 - యుఎస్‌ఏ డాలర్లు, 20 ? యు.ఏ.ఇ దిర్హామ్స్, 2- సింగపూర్ డాలర్లు, 25 ? ఇంగ్లాండు పౌండ్స్ , 14? మలేషియా రింగిట్స్ , 35? ఆస్ట్రేలియా డాలర్లు, 1 ? కువైట్ దీనార్, 105 ? కెనడా డాలర్లు, 200 ? ఓమన్ బైసాలు, 5 ? కత్తారు రియాల్స్ మొదలైనవి ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.

ఈ హుండీల లెక్కింపును కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు పర్యవేక్షించారు. హుండీల లెక్కింపులో ధర్మకర్తల మండలి సభ్యులు కె. కాంతివర్ధిని కూడా పాల్గొన్నారు. అదేవిధంగా పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, దేవస్థానం సిబ్బంది శివసేవకులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్,మంత్రి అజరుద్దీన్ తో కలిసి సమీక్షా సమావేశం

హైదరాబాద్ ఈ కార్యక్రమం లో పాల్గొన్న మెట్రో వాటర్ వర్క్ ఎండీ అశోక్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు డైరెక్టర్ సుదర్శన్, జేఎండీ మయాంక్ మిట్టల్, వివిధ విభాగాల అధికారులు. నగరంలో తాగునీటి సరఫరా, ట్యాంకర్ సేవలు,వర్షాకాల సన్నద్ధత, కొనసాగుతున్న మౌలిక వసతుల పనులు, ఎస్టీపీల నిర్వహణ తదితర అంశాలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నగరం లోని నీటి సమస్య, నదుల పరిరక్షణ మరియు నీటి సరఫరా మరియు పలు అంశాలపై మంత్రి దృష్టి తీసుకొచ్చిన ఉన్నతాధికారులు. రానున్న పరిస్థితులు దృష్టిలో ఉంచుకుని నీటి పొదుపు చేపట్టాలని,గ్రౌండ్ వాటర్ లెవెల్స్ పెంచేలా కృషి చేయాలని ప్రతి ఒక్కరు బాధ్యతతో పని చేయాలని సూచించారు. రవాణా శాఖ మంత్రి తాను పర్యావరణం పరిరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఇవి వాహనాలను ప్రోత్సహిస్తున్న విషయం గుర్తు చేశారు. ఆకుపచ్చగా తెలంగాణ గా మార్చడం లక్ష్యం గా రవాణా శాఖ ముందుకు సాగుతుంది అని తెలిపారు. అదే విధంగా నీతి పొదుపు చేసి నగరం ని నీటి కొరత లేకుండా చేయాలని ఆదేశించారు.

## మున్సిపల్ మహిళా కార్మికురాలు పై దాడి : ఇద్దరు కానిస్టేబుల్ల పై వేటు

కరీంనగర్ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికురాలి ని దొంగతనం ఆరోపణలతో టూ టౌన్ పోలీసులు స్టేషన్లో కొట్టడం తీవ్ర సంచలమైంది. అనంతరం బాధితురాలిని బెదిరించి కొట్టలేదని వీడియో రికార్డు చేయించినా కానీ నిజం వెలుగులోకి రావడంతో సిపి గౌస్ ఆలం సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు చేపట్టారు . లైన్ క్రాస్ చేస్తే సహించేది లేదని హెచ్చరిస్తూ విచారణలో తప్పు చేసినట్లు తేలడంతో ఒక కానిస్టేబుల్ ను సస్పెండ్ చేయగా మరో మహిళా కానిస్టేబుల్ ను బదిలీ చేసినట్లు సమాచారం.

# పేద మహిళ అంత్యక్రియలకు విశ్వంలో విలీనం, వెస్సో ట్రస్టుల సాయం



హైద్రాబాద్ మే 26 :నరసరావుపేట మండలం పమిడిపాడు కు చెందిన చోడా లలిత రోజూ నరసరావుపేట వెళ్లి పూల దుకాణంలో పూలు కుట్టగా వచ్చిన స్వల్ప ఆదాయంతో కుటుంబాన్ని పోషించే వారు. మనస్పర్థలతో ఆమె గతంలోనే భర్తతో విడాకులు తీసుకున్నారు. వయసు వచ్చిన కూతురు మరియు తన తల్లి బాధ్యత కూడా లలిత మోస్తున్నారు.

లలిత ఇటీవల అనారోగ్యానికి గురై, అవయవాలు కూడా పాడవడంతో, కొద్దిరోజుల క్రితం వైద్య చికిత్స పొందుతూ, కన్నుమూసారు.

తల్లి అంత్యక్రియలు పూర్తి చేయడానికి ఆర్థిక స్తోమత లేని కారణంగా కూతురు హేమ వెస్సో ట్రస్ట్ మరియు విశ్వంలో విలీనం సేవా ట్రస్టుల సహాయం కోరింది. స్పందించిన రెండు సంస్థలు సంయుక్తంగా 10,000 రూపాయల ఆర్థిక సహాయం సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్ అధ్యక్షులు పెంట శ్రీనివాస ఆచార్య తెలియజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ అంత్యక్రియల వంటి పుణ్యకార్యాలకు ఇతోధికంగా సహాయ పడుతున్న బెంగళూరుకు చెందిన లక్కోజు పూర్ణిమ కు ధన్యవాదములు తెలిపారు.

# పారాచూట్ నుంచి అడ్వాన్స్‌డ్ ప్రోటీన్ షాంపూ విడుదల



హైదరాబాద్, మే 26 : దేశంలోని ప్రముఖ ఎఫ్ఎంజీసీ కంపెనీలలో ఒకటైన మారికో లిమిటెడ్, పారాచూట్ అడ్వాన్స్‌డ్ ప్రోటీన్ షాంపూ విడుదలతో హెయిర్ క్లెన్సింగ్ విభాగంలోకి ప్రవేశించిందని మారికో లిమిటెడ్ కోర్ బిజినెస్ ఇండియా సీఈఓ ఆశిష్ గోపాల్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మేరీకో లిమిటెడ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ విక్రమ్ కర్వాల్ ఆయన మాట్లాడుతూ ఈ కొత్త ప్రోటీన్ షాంపూ శ్రేణి కొబ్బరి, సహజ పదార్థాల గుణాలను కలిగి ఉందన్నారు. ఇది కేశ సంరక్షణ విభాగంలో ఈ బ్రాండ్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. గత కొన్నేళ్ళుగా మారికో తన కేటగిరీని గణనీయంగా విస్తరించడంలో భాగంగా, హెయిర్-క్లెన్సింగ్ ఫార్మాట్‌లో పారాచూట్ అడ్వాన్స్‌డ్ కోకోనట్‌ను విడుదల చేసిందన్నారు. పారాచూట్ అడ్వాన్స్‌డ్ షాంపూ, సహజ ఉత్పత్తుల కోసం పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీరుస్తుందన్నారు. ఇది, ప్రయోజనకరమైన, కొబ్బరి ఆధారిత ఆవిష్కరణలను పరిచయం చేయాలనే మారికో నిబద్ధతను ప్రదర్శిస్తుందని తెలిపారు.

# దేశంలో రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టి అధికారం లోకి




**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే 26 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కరీంనగర్ పార్లమెంటు ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ .పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి.రాష్ట్ర




ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం కాంగ్రెస్ ని బలోపేతం చెయ్యాడం.ఏ ఐ సి సి ఇచ్చిన పిలుపు ప్రకారం మన పార్టిని బలోపేతం చేయుట గారమా కమిటీలు వార్డ్ కమిటీ లు వేయుట జరిగింది.దేశం లో బిజెపి పార్టి వైపాళ్యలను ప్రజలకు తెలియచేసి విదంగా ముందుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుంది. నిరుపేద కూలీలకు ఉపాది పని కల్పించింది ఇందిరా గాంధీ ఉపాది పథకం కాంగ్రెస్ పార్టి తీసుకు వచ్చిందే ఆయన అన్నారు.కునా శ్రీశైలం ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం ముందుకు వెళ్లేందుకు అందరం కృషి చేద్దాం మన పార్టి బలోపేతం అవ్వటం వలన మన అందరికి ఉపయోగం అవుతుంది.రాబోవు రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టి అధికారం లోకి వస్తుంది.కాంగ్రెస్ పార్టి ప్రభూత్వం మీద వచ్చి అపవాదులను తిప్పికొట్టాలి బిఆర్ఎస్ వాళ్ళు మన ప్రభుత్వం మీద అనేక అబద్దాలు చెప్పుతున్నారు అట్టి వాటిని మనం తిప్పి కొట్టాలి.మన ప్రభుత్వం వచ్చాక కోటి చీరల ఆర్డర్ ఇచ్చి మహిళలకు ఇచ్చాము మళ్ళీ ఇప్పుడు చీరలకు ఆర్డర్ ఇవ్వటం జరిగింది కేటీఆర్ మన ప్రభుత్వం మీద అబద్దాలు చెప్తూ వున్నాడు .మనం అమలు చేసిన 200 యూనిట్ల కనరంటు మనల్ని చూసి తమిళనాదు మొదటి సంతకం చేసినారు . తెలంగాణ కేంద్రానికి కుల గనన జరిపి రోల్ మోడల్ గా ఏర్పడ్డది.సన్న బియ్యం ఒక్క మన రాష్ట్రము లోనే ఇస్తుంది ఎక్కడ ఇవ్వటం లేదు.ఇందిరమ్మ ఆత్మీయ జీవిత బీమా పథకం 5లక్షల బీమా జూన్ 2 న తీసుకు వస్తున్నాము ఇది దేశంలోనే రోల్ మోడల్ గా ఏర్పడ్డది.గత ప్రభుత్వం లో వున్నా స్కీమ్ లను ఒక్కటి కూడా తీసివేయకుండా ముందుకు వెళ్తు కొత్త పథకాలను ప్రవేశ పెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం మన ప్రభుహ్వం పక్షాన ప్రజలు మన వైపు వున్నారు అందుకే అన్ని ఎన్నికల్లో మనమే గెలిచాము అని అన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల రెడ్డి



సంగా రెడ్డి మే 26 :మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల రెడ్డి అన్నారు. సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు ఇప్పటివరకు రెండు కోట్ల రూపాయల రుణాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీ లేని రుణాలను పూర్తిగా మహిళా సంఘాల సభ్యులకు అందించినట్లు తెలిపారు. పట్టణంలో 212 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో అనరులకు కేటాయించిందని విమర్శించారు. అధికారులు కూడా అందుబాటులో ఉండేవారు కాదని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అధికారులు, ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజల మధ్య ఉంటున్నారని తెలిపారు. ఇందిరా శక్తి కింద 119 మందికి రుణాలను మంజూరు చేసినట్లు వివరించారు. చీరలు రెండు రంగుల్లో ప్రభుత్వం పట్టణంలో 29 వేల మంది మహిళా సంఘాల సభ్యులకు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనిత, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, టిఎంసి విజయభారతి, కౌన్సిలర్లు , మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు



మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ ని కలిసి అభినందనలు టిలిపిన రాజనాల శ్రీహరి

హైద్రాబాద్ మే 26 :మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ బదుగుల సుమతిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

# ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు



కామారెడ్డి జిల్లాలో ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా “బాల్య వివాహం -- బతుకు ఆగం” అనే నినాదంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

ఈ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని మత పెద్దలు, సంఘ పెద్దలు మరియు అన్ని లైన్ శాఖల అధికారులతో సమన్వయంతో బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించబడుతున్నాయి. బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య, విద్యాపరమైన దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, బాలికల విద్యాభివృద్ధి మరియు హక్కుల పరిరక్షణపై చర్చలు చేపడుతున్నారు.

అలాగే, కామారెడ్డి జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజల సహకారంతో ముందడుగు వేస్తూ మొత్తం 42 గ్రామాలను “బాల్య వివాహ రహిత గ్రామాలు”గా ప్రకటించారు.

జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, గ్రామస్థులు, మహిళా సంఘాలు మరియు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు.

-- జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, కామారెడ్డి జిల్లా

# ఖైదీ పరారీ..!

## ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన..!

గాంధీ ఆసుపత్రిలో చికిత్స కోసం తీసుకువచ్చిన ఖైదీ పరారయ్యాడు.తిరులగిరి పోలిస్టేషన్ పరిధిలో చోరికి పాల్పడిన ఓ దొంగ సయ్యద్ అమిర్ హుస్సేన్ ను అరెస్ట్ చేసిన పోలీసులు చంచల్ గూడ జైలుకు తరలించారు. అయితే ఎలాగైనా తప్పించుకోవాలని ప్లాన్ చేసిన అమిర్ మేకులు మింగేశాడు. దీంతో అతన్ని వెంటనే పోలీసులు చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించారు. హాస్పిటల్ లో వైద్యులు సిబ్బంది. కళ్ళు గప్పి తప్పించుకు పారిపోయాడు..! వెంటనే హాస్పిటల్ అధికారులు పోలీసులకు సమాచారమందించారు.అండర్ ట్రయిల్ ఖైదీ గా ఉన్న అమిర్ హాస్పిటల్ నుండి తప్పించుకుని పారిపోవడం రేపుతోంది..! ఎవరి నిర్లక్ష్యం వల్ల ఖైదీ హాస్పిటల్ నుండి తప్పించుకు పారిపోయాడనే విషయంపై అధికారులు అంతర్గత విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది.

# జగన్ సెల్ఫ్ గోల్ చేసుకున్నారా..

విజయవాడ మే 26 వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్లు , ఆయన అనుసరిస్తున్న రాజకీయ వ్యూహాలపై ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఆయన ఎంచుకుంటున్న అంశాలు, అవి రివర్స్ అవుతున్న తీరుపై రాజకీయ విశ్లేషకులు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వైఎస్ జగన్ ప్రెస్ మీట్లలో తరచుగా ఎదురవుతున్న ప్రధాన సమస్య సందర్భోచితం కాని వ్యాఖ్యలు . ఏదైనా ఒక ప్రజా సమస్యపై మాట్లాడాలని భావించినప్పుడు, అనూహ్యంగా ఆయన గతం వైపు లేదా కుటుంబ చరిత్ర వైపు వెళ్తున్నారు. ఇటీవల ఆయన తన తాత రాజారెడ్డి, బాబాయ్ వివేకా హత్యల గురించి ప్రస్తావించడం రాజకీయంగా టీడీపీకి పెద్ద అస్త్రంగా మారింది. అసలు చర్చను పక్కదారి పట్టించి, కడప ఫ్యాక్షన్ చరిత్రను ప్రజల్లోకి మళ్ళీ తీసుకెళ్ళేలా ఆయన వ్యాఖ్యలు ఉంటున్నాయి. ఇది ఆయనకు తెలియకుండా జరుగుతున్న ఫ్లో కాదని, భావోద్వేగంతో సానుభూతి పొందే ప్రయత్నమని కొందరు భావిస్తున్నప్పటికీ, అది అంతిమంగా విపక్షాలకు అనుకూలంగా మారుతోంది.జగన్ ఎప్పుడైతే ఫ్యాక్షన్ లేదా హత్యల ప్రస్తావన తెస్తున్నారో, అప్పుడే టీడీపీ నాయకులు పక్కా ప్రణాళికతో పాత రికార్డులను, నాటి పత్రికల క్లిప్పింగులను సోషల్ మీడియాలో వదులుతున్నారు. జగన్ ఒక పాయింట్ మాట్లాడితే, టీడీపీ నేతలు పది పాత విషయాలను బయటకు తీస్తున్నారు. దీనివల్ల జగన్ చెప్పాలనుకున్న ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యం పక్కకు పోయి, పాత నేరాల చరిత్రపైనే చర్చ సాగుతోంది. ఇది వైఎస్సార్సీపీకి వ్యూహాత్మక తప్పిదమనే చెప్పాలి.ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై పోరాటం చేయాలంటే నిత్యావసర ధరలు, నిరుద్యోగం, లేదా అభివృద్ధి పనుల్లో జాప్యం వంటి అంశాలను ఎంచుకోవాలి. కానీ, వైసీపీ తరచుగా వ్యక్తిగత దూషణలు లేదా గతంలో జరిగిన సంఘటనల చుట్టూనే తిరుగుతోంది. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గట్టిగా వినిపించడంలో వైసీపీ విఫలమవుతోంది. దీనివల్ల ప్రభుత్వ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో ఆ పార్టీ వెనుకబడుతోంది. జగన్ ప్రెస్ మీట్ తర్వాత నెరేటివ్ సెట్ చేయడంలో సోషల్ మీడియా వింగ్ విఫలమవుతోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఆయన ప్రసంగంలోని పాజిటివ్ పాయింట్స్ కంటే, ఆయన మాట్లాడిన వివాదాస్పద వ్యాఖ్యలే హైలైట్ అవుతున్నాయి. మెయిన్ స్ట్రీమ్ మీడియా కూడా ఈ వివాదాస్పద వ్యాఖ్యలనే ప్రధాన వార్తలుగా ఇస్తుండటంతో, సామాన్య ప్రజల్లో జగన్ ఇంకా పాత గొడవల్లోనే ఉన్నారనే భావన కలుగుతోంది. ఇది పార్టీ ఇమేజ్‌ను మరింత దెబ్బతీస్తోంది. జగన్ తన సహజ ధోరణిలో మాట్లాడుతూ భావోద్వేగానికి గురవుతున్నారు. అయితే, సలహాదారులు ఆయనకు సరైన ఇన్పుట్స్ ఇవ్వకపోవడం లేదా ఆయన ఎవరి మాట వినకపోవడం వల్ల ఈ తప్పిదాలు జరుగుతున్నాయి. తనను తాను రక్షించుకునే క్రమంలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు, ప్రత్యర్థులకు దాడి చేయడానికి అవకాశాన్ని ఇస్తున్నాయని వైసీపీ క్యాడర్ భావిస్తోంది. వైసీపీ ఇలాంటి సమయంలో తన వ్యూహాన్ని మార్చుకోవాల్సి ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. గతాన్ని తవ్వడం మానేసి, వర్తమానంలో ప్రజలకు ఏం అవసరమో ఆ సమస్యలపై మాత్రమే ఫోకస్ చేయాలి. ఒక క్రమపద్ధతిలో, డేటాతో కూడిన విమర్శలు చేస్తేనే ప్రభుత్వ వ్యతిరేకతను పట్టుకోగలరు. లేదంటే ప్రతి ప్రెస్ మీట్ ప్రత్యర్థులకు ఒక పండుగలా మారి, వైసీపీని మరింత రక్షణలో పడేస్తుందన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది.

# వర్మ చుట్టూ పెరుగుతున్న టీడీపీ మద్దతు..

కాకినాడ, మే 26 పిఠాపురం రాజకీయాల్లో మరోసారి ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. టీడీపీ నేత పిఠాపురం వర్మ అలియాస్ ఎస్వీఎస్ఎన్ వర్మ పేరు ఇప్పుడు మళ్లీ చర్చనీయాంశంగా మారింది. 2024 ఎన్నికల సమయంలో ఆయనకు ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడం అప్పట్లో పెద్ద రాజకీయ చర్చకు దారితీసింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేయాలని నిర్ణయించడంతో వర్మకు టికెట్ అవకాశాలు ముగిశాయి.అప్పుడు పార్టీ పెద్దలు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని వర్మ అనుచరులు భావించారు. అయితే ఆ హామీ అమలు కాలేదని వారు ఇప్పుడు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో వర్మకు ఉన్న నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు కూడా తొలగించడంతో ఆయన వర్గం మరింత నిరాశకు గురైంది. ఆ పరిణామాల తర్వాత వర్మ కాకినాడ కు వెళ్లి అక్కడే ఉంటున్నారు.అయితే రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటారని అనుకున్న సమయంలో కొత్త పరిణామాలు కనిపిస్తున్నాయి. పిఠాపురం ప్రాంతానికి చెందిన టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాకినాడలోని వర్మ నివాసానికి వెళ్లడం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. గ్రామ స్థాయి నాయకుల నుంచి కీలక నేతల వరకు చాలామంది ఆయనను కలిసి మద్దతు ప్రకటిస్తున్నారని సమాచారం.పిఠాపురం పరిధిలోని పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు వర్మకు ధైర్యం చెబుతూ ఆయన ఇంకా తమ నాయకుడేనని చెబుతున్నారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కొందరు నేతలు నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితులను కూడా ఆయనకు వివరిస్తున్నారని అంటున్నారు. దీంతో వర్మ పరోక్షంగా అయినా పిఠాపురం రాజకీయాలపై దృష్టి కొనసాగిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇదే అంశం ఇప్పుడు జనసేన వర్గాల్లో అసహనానికి కారణమైందని సమాచారం. ఇంచార్జి బాధ్యతలు లేని పరిస్థితిలో కూడా వర్మ నియోజకవర్గ రాజకీయాల్లో చురుకుగా వ్యవహరించడం సరైన విధానం కాదని కొందరు జనసేన నాయకులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. కూటమి ధర్మానికి ఇది విరుద్ధమని కూడా వారు వ్యాఖ్యానిస్తున్నారట.అయితే తనను కలవడానికి వచ్చే నాయకులను తాను ఆపలేనని వర్మ చెబుతున్నట్లు సమాచారం. తమ పార్టీ కార్యకర్తలు అభిమానంతో వస్తుంటే వారిని నిరాకరించడం ఎలా సాధ్యమవుతుందని ఆయన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు ప్రచారం సాగుతోంది. పార్టీ క్యాడర్ తనతోనే ఉందని ఆయన వర్గం కూడా ధీమా వ్యక్తం చేస్తోంది.ఇప్పటికే కాకినాడలో వర్మను కలిసేందుకు వస్తున్న నాయకుల సంఖ్య పెరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలపై టీడీపీ అధిష్టానం ఎలా స్పందిస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మరోవైపు జనసేన వర్గాలు మాత్రం ఈ వ్యవహారంపై అసంతృప్తితో ఉన్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# పవన్ మార్క్ యాక్షన్ షురూ



రాజమండ్రి మే 26 అనారోగ్యం నుంచి కోలుకున్న తర్వాత ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మళ్లీ యాక్టివ్ అయ్యారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకోవడం లేదు, నేతలపై వస్తున్న ఆరోపణలపై రియాక్ట్ కావడం లేదు అంటూ వస్తున్న విమర్శలకు చెక్ పెట్టే ప్రయత్నం గట్టిగానే చేసారు పవన్. అలాగే జనసేన ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కూడా టైం కేటాయిస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన లైంగిక దోపిడీ ఆరోపణల వివాదం లో రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ను తన వద్దకు పిలిపించుకున్న పవన్ కళ్యాణ్ చెడా మడా క్లాస్ పీకారని సమాచారం. శ్రీధర్ తనపై లైంగిక దోపిడీకి పాల్పడ్డారని ఒక మహిళా ఉద్యోగి చేసిన ఆరోపణలు తీవ్ర సంచలనం సృష్టించాయి. ఆమె వరుసగా కొన్ని వీడియోలు రిలీజ్ చేసి పవన్ కళ్యాణ్ తనకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. దీనిపై పవన్ కళ్యాణ్ కూడా ఎందుకు సైలెంట్ గా ఉంటున్నారు అంటూ విపక్షాలు కూడా దాన్ని రాజకీయం చేసే ప్రయత్నం చేసాయి. దీనిపై అన్ని నివేదికలు చెప్పించుకున్న తర్వాత శ్రీధర్ ని పిలిపించుకున్న పవన్ ఆయన వివరణ తీసుకున్నారు. నైతిక పరమైన అంశాల్లో ఇలాంటి ఆరోపణ వస్తే సహించేది లేదంటూ గట్టిగా చెప్పడం తో శ్రీధర్ తన విప్ పదవికి రాజీనామా చేశారు ఇక పోలవరం ఎమ్మెల్యే బాలరాజు సైతం ఆ మధ్య చంద్రబాబు పై కొన్ని వ్యాఖ్యలు చేశారు. దీనిపై కూడా సీరియస్ అయిన పవన్ కళ్యాణ్ తన ఆఫీస్ లో బాలరాజు కి క్లాస్ పీకారు. కూటమి ప్రతిష్టను దెబ్బతీసే ఎలాంటి వ్యాఖ్యలు బహిరంగంగా చేయొద్దు అంటూ ఏవైనా విషయాలు ఉంటే పార్టీలోనే చర్చించాలి తప్ప లేనిపోని వివాదాలు సృష్టించొద్దని గట్టిగా చెప్పారు. చిర్రి బాలరాజు పై వస్తున్న ఆరోపణలకు నాలుగు వారాల్లో సమాధానం చెప్పాలంటూ టైం ఇచ్చారు. గోదావరి జిల్లాలో వరుస పర్యటనలు మొదలుపెట్టారు పవన్. గోదావరి ప్రాంతంలో పవన్ కళ్యాణ్ కు జనసేనకు ఉన్న పట్టు చాలా ముఖ్యమైనది. స్థానికంగా ఉన్న నాయకుల్లోనూ కార్యకర్తల్లోనూ జోష్ నింపడానికి పవన్ ఈ పర్యటన ఉపయోగించుకోబోతున్నారు. అలాగే పుష్కరాల పనులు నేపథ్యంలో రాజమండ్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా పరీక్షిస్తున్నారు. గత ఎన్నికల్లో కేవలం 24 సీట్లు పోటీ చేసిన జనసేనను రాబోయే ఎన్నికల్లో మరిన్ని ఎక్కువ సీట్లు కు పెంచేలా వ్యూహం అయితే రెడీ చేస్తున్నారు జనసేనాని. వచ్చే ఎన్నికల్లోనూ కూటమి కలిసే పోటీ చేస్తుంది అని ఇప్పటికే పలుమార్లు హింట్ ఇచ్చారు పవన్. అయితే దీనిపై జనసేన క్షేత్రస్థాయి అభిమానుల్లో అసంతృప్తి ఉన్నమాట వాస్తవం అని పవన్ వరకూ నివేదికలు వెళ్లాయి. వాటిని దృష్టిలో పెట్టుకునే యువకులను, తనకున్న అభిమానులను, గ్రౌండ్ లెవెల్ కార్యకర్తలను సంతృప్తిపరిచేలా పవన్ కళ్యాణ్ తన పర్యటనలు రెడీ చేస్తున్నారు. అందుకే ఒకవైపు ఇలాంటి టూర్స్ వేస్తూనే మరోవైపు పార్టీలో ఆరోపణలు, వివాదాలు ఎదుర్కొంటున్న నాయకులకు క్లాసులు పీకుతూ పార్టీని రిపేర్ చేసే పనిలో పడ్డారు జనసేనాని.విపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వాన్ని కామెంట్ చేయడం ఈజీయే కానీ ఎంత వద్దన్నా అధికారంలో ఉన్నప్పుడు ప్రజల్లో ఎంతో కొంత అసంతృప్తి అయితే ఉంటుంది. అందుకే కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని పవన్ తన పార్టీపై ప్రజల్లో భరోసా కల్పించే ప్రయత్నంలో పడ్డారని విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు.

# రాజ్ కసిరెడ్డితో టీడీపీ ఎంపీ బిజినెస్

## లింక్ లు లాగుతున్న అధికారులు

విజయవాడ, మే 26 రాజ్ కసిరెడ్డి.. ఈ పేరు ఇటీవల కాలంలో ఏపీ రాజకీయాల్లో మార్మోగిన విషయం తెలిసిందే. వైసీపీ హయాంలో లిక్కర్ కుంభకోణానికి పాల్పడిన తొలి నిందితుడిగా(ఏ1) రాజ్ కసిరెడ్డిని విచారణాధికారులు పేర్కొన్నారు. నిన్న మొన్నటి వరకు కూడా కసిరెడ్డి విజయవాడ జైల్లోనే ఉన్నారు. ఇటీవల షరతులతో కూడిన బెయిల్ రావడంతో బయటకు వచ్చారు. అయితే.. ఈయనతో టీడీపీ ఎంపీకి సంబంధాలతో పాటు.. వ్యాపార బంధాలుగా ఉండడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. రాజ్ కసిరెడ్డితో కలిసి విజయవాడ ఎంపీ, టీడీపీ నాయకుడు కేశినేని శివనాథ్ వ్యాపారాలు చేసినట్టు స్వయంగా ఎంపీనే చెప్పారు. రాజ్‌కసిరెడ్డికి చెందిన ఇశ్వానీ కంపెనీతో కేశినేని డెవలపర్స్ కలిసి పని చేసినట్టు పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ సంస్థగా ఏర్పడి వ్యాపార భాగస్వామిగా ఉన్నట్టు వివరించారు. తాజాగా ఎంపీ కేశినేని సతీమణికి ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చారు. దీనిపై పెద్ద ఎత్తున మీడియాలో చర్చ రావడంతో ఎంపీ స్పందించారు. కసిరెడ్డితో కలిసి వ్యాపారాలు చేసిన మాట వాస్తవమేనన్నారు. అయితే.. 2022లో లిక్కర్ కుంభకోణం వెలుగు చూశాక.. ఆయనతో దూరం పాటిస్తున్నామన్నారు. ప్రస్తుతం .. తమకు, రాజ్ కసిరెడ్డికి మధ్య ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. అయితే.. తాజాగా వచ్చిన నోటీసులు లిక్కర్‌కు సంబంధించినవిగా జరుగుతున్న ప్రచారాన్ని ఎంపీ తోసిపుచ్చారు. ఈ నోటీసులకు-వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ అక్రమాలకు సంబంధం లేదన్నారు. గతంలో తాము రాజ్ కసిరెడ్డితో కలిసి వ్యాపారాలు చేసినప్పుడు.. 35 లక్షల రూపాయలకు ఒక ఆర్కిటెక్ట్‌కు బదిలీ చేశామన్నారు. దానికి సంబంధించిన లావాదేవీలపైనే ఈడీ అధికారులు తాజాగా నోటీ సులు ఇచ్చి నట్టు పేర్కొన్నారు. తన భార్య సదరు కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నట్టు వివరించారు. తాము అక్రమాలు, అన్యాయాలకు దూరంగా ఉంటామని.. ప్రజల సొమ్ముతినే రకం కాదని ఆయన వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నితో బంధమేనాపీలో ఇప్పుడు ఓ వార్త పెను సంచలనమే రేపుతోంది. వైసీపీ హయాంలో జరిగిందని భావిస్తున్న లిక్కర్ కుంభకోణంలో ఆ పార్టీ నేతలతో పాటుగా టీడీపీ నేతల హస్తమూ ఉందా? అన్న కోణంలో ఇప్పుడు ఆసక్తికర చర్చలు జరుగుతున్నాయి.విజయవాడ ఎంపీగా కొనసాగుతున్న టీడీపీ నేత కేశినేని శివనాథ్ (కేశినేని చిన్ని) సతీమణి కేశినేని జానకి లక్ష్మికి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నుంచి నోటీసులు అందాయన్న వార్త ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. అయితే తన సతీమణికి ఈడీ నోటీసులు జారీ అయినట్టుగా వస్తున్న వార్తల్లో నిజం లేదని స్వయంగా టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు.టీడీపీ ఎంపీ సతీమణికి ఈడీ నోటీసులు రాలేదని స్వయంగా ఆ ఎంపీనే చెబుతోంటే? ఈ వ్యవహారంలో అసలు ఏం జరిగిందన్న విషయం తేలాలి కదా. ఆ వివరాల్లోకి వెళితే? కేశినేని చిన్ని సతీమణి జానకి లక్ష్మికి ఈడీ నోటీసులు జారీ అయినట్లుగా పలు వార్తా సంస్థలు సోమవారం ఓ వార్తను ప్రసారం చేశాయి.ఈ నోటీసులు కూడా లిక్కర్ స్కాంకు సంబంధించిన విచారణలోనే భాగంగా వచ్చాయని కూడా సదరు కథనాలు తెలిపాయి. అంతేకాకాకుండా ఇప్పటికే ఓ దఫా జానకి లక్ష్మికి నోటీసులు వచ్చాయని, ఆమె విచారణకు రాకపోవడంతో మరోమారు ఈడీ నోటీసులు జారీ చేసిందని కూడా ఆ కథనాలు వెల్లడించాయి. ఈ నెల 27న తమ ముందుకు విచారణకు హాజరు కావాలని కూడా సదరు నోటీసుల్లో ఈడీ పేర్కొన్నట్లు సమాచారం.అయితే ఈ వార్తలు వెలువడ్డ వెంటనే కేశినేని చిన్న రంగంలోకి దిగిపోయారు. లిక్కర్ స్కాంలో తన సతీమణికి ఈడీ నోటీసులు అన్న మాట పూర్తిగా అవాస్తవమని ఆయన చెప్పారు. ఫ్రైడ్ ఇన్ ఫ్రా కంపెనీకి ఈడీ నోటీసులు జారీ చేసిందని చెప్పిన చిన్ని? కొందరు ఆ నోటీసులు తన భార్యకు వచ్చినట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఓ గృహిణిని ఇలా పూర్తి వివరాలు తెలుసుకోకుండా బజారుకు లాగడం మంచి పద్ధతి కాదని కూడా ఆయన అన్నారు. ఏదేనీ విషయంలో పూర్తి వివరాలు తెలుసుకుని వార్తలు ప్రసారం చేయాలని, ఇక మహిళలకు సంబంధించిన విషయాల్లో ఈ తరహా జాగ్రత్తలు మరింతగా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.కేశినేని చిన్ని చెప్పిన వివరాల ప్రకారం అసలు విషయంలోకి వస్తే? లిక్కర్ స్కాంలో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి, ఆయన సంస్థలకు ఇతర సంస్థలతో ఉన్న సంబంధాలపై ఈడీ ఆరా తీసిందట. ఈ క్రమంలో రాజ్ కసిరెడ్డితో ఫ్రైడ్ ఇన్ ఫ్రాకు సంబంధాలున్నట్లు తేలిందట.అంతేకాకుండా ఈ సంస్థకు రాజ్ కసిరెడ్డి నుంచి లావాదేవీలు కూడా జరిగాయట. ఈ లావాదేవీలు ఎలాంటివన్న అంశాన్ని తేల్చేందుకు రంగంలోకి దిగిన ఈడీ? ఫ్రైడ్ ఇన్ ఫ్రాకు నోటీసులు జారీ చేసిందట, సదరు సంస్థ ప్రతినిధులు ఈడీ ముందుకు విచారణకు సిద్ధమవుతున్నట్లుగా సమాచారం.అయితే ఫ్రైడ్ ఇన్ ఫ్రా, రాజ్ కసిరెడ్డి సంస్థలతో పాటు కేశినేని చిన్నికి సంబంధించిన ఓ సంస్థ ఒకే అడ్రెస్ పెట్టి కంపెనీలను రిజిష్టర్ చేసినట్టుగా గతంలో ఆరోపణలు వినిపించాయి. ఈ ఆరోపణలనూ చిన్ని ఖండించారు.

ఇక ఫ్రైడ్ ఇన్ ఫ్రాకు అసలు డైరెక్టర్లే లేరని కూడా చిన్ని వివరణ ఇచ్చారు. కేశినేని రియల్ ఎస్టేట్ కంపెనీలో మాత్రమే తన సతీమణి డైరెక్టర్ గా ఉన్నారనిఎందు, ఆమెకు ఫ్రైడ్ ఇన్ ఫ్రాతో ఎలాంటి సంబంధాలు లేవని కూడా ఆయన వివరణ ఇచ్చారు. మొత్తంగా కేశినేని సతీమణికి ఈడీ నోటీసులు వచ్చాయన్న వార్తలు కలకలమే రేపాయి.

# కార్మికులకు నైపుణ్యా శిక్షణ

విజయవాడ మే 26 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాణంలో వెన్నెముకలా నిలిచే సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో విప్లవాత్మక అడుగులు వేసింది. కుదేలైన నిర్మాణ రంగాన్ని, కార్మిక వ్యవస్థలను ముఖ్యమంత్రి చంద్రబాబు తన దార్శనికతతో పునరుద్ధరించారు. కార్మికులకు నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు, సమాజంలో వారి గౌరవాన్ని పెంచేలా లేబర్ అడ్డాల నిర్మాణం, వైద్య సంరక్షణ కోసం సరికొత్త ఈఎస్ఐ ఆసుపత్రుల ఏర్పాటు వంటి చర్యలతో కూటమి ప్రభుత్వం కార్మికులకు కొండంత అండగా నిలిచింది.ఉపాధి కోసం కూడళ్లలో ఎండనక, వాననక నిలబడే దినసరి కూలీల కష్టాలకు పరిష్కారంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు వంటి నగరాలతో పాటు ఉమ్మడి జిల్లాల కేంద్రాల్లో ఆధునిక లేబర్ అమెనిటీస్ సెంటర్స్ (లేబర్ అడ్డాల) ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ కేంద్రాల ద్వారా కార్మికులకు స్వచ్ఛమైన తాగునీరు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లతో పాటు ఉద్యోగ సమాచారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను అందిస్తున్నారు. పని లేని సమయాల్లో కార్మికులకు అనుభవంతో పాటు టెక్నాలజీని జోడించి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ రూపొందించారు.రాష్ట్రంలోని 88 లక్షల మంది అసంఘటిత కార్మికులు, అందులోని 18 లక్షల భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు ధీమా కల్పిస్తూ గతంలో నిలిచిపోయిన పథకాలను ప్రభుత్వం పునరుద్ధరించింది. ప్రస్తుతం కార్మిక కుటుంబాలకు ప్రసూతి సహాయం కింద రూ. 20 వేలు, వివాహ కానుకగా రూ. 40 వేలు, సహజ లేదా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ. 20 వేల తక్షణ సహాయంతో పాటు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 60 వేలు అందిస్తూ ఉచిత వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు.పారదర్శకత, భద్రత సూత్రాలతో ఫ్యాక్టరీల శాఖను బలోపేతం చేసిన ప్రభుత్వం, నిబంధనలు ఉల్లంఘించిన 23 ఫ్యాక్టరీలపై కఠిన చర్యలు తీసుకుంది. కార్మికుల ప్రాణ రక్షణ కోసం సేఫ్టీ అలర్ట్, ఇన్సిడెంట్ అలర్ట్ వంటి కార్యక్రమాలు ప్రారంభించింది. జేఎన్టీయూ, ఎస్వీయూ వంటి ప్రతిష్టాత్మక యూనివర్శిటీలతో ఒప్పందాలు కుదుర్చుకుని, 360 పరిశ్రమల్లో థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్లు, వందలాది మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా పారిశ్రామిక భద్రతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచింది.రాష్ట్రంలోని 15 లక్షల మంది ఇన్సూర్డ్ పర్సన్స్ ఆరోగ్య రక్షణే ధ్యేయంగా భీమా వైద్య సేవల శాఖను ప్రభుత్వం ఆధునీకరించింది. అచ్యుతాపురంలో కొత్త ఈఎస్ఐ ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు తిరుపతి, గుంటూరు, కర్నూలు, శ్రీసిటీ, నెల్లూరు ప్రాంతాలలో ఆసుపత్రుల విస్తరణకు భూములు కేటాయించారు.

# మాజీ ఎమ్మెల్యే సోదరుడి అరెస్టు

అనంతపురం రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖరరెడ్డిని పోలీసెలె అదుపులోకి తీసుకున్నారు. రెండేళ్ల క్రితం మహేష్ రెడ్డి అనే యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మహేష్ ఆత్మహత్య చేసుకున్నారని రైల్వే పోలీసులు నిర్ధారించారు. తోపుదుర్తి రాజా వేధింపుల వల్లే యువకుడు మరణించారని అనంతపురం రూరల్ పోలీసులు తాజాగా కేసు నమోదు చేసారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే తోపుదుర్తి రాజా పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారపి రాప్తాడు వైసీపీ శ్రేణులు ఆరోపిస్తున్నారు.

## మధు హత్య కేసులో ఐదుగురి అరెస్ట్

సూర్యాపేటలో సంచలనం సృష్టించిన బీఆర్ఎస్ నేత చింతలపాటి మధు హత్య కేసులో ఐదుగురు అరెస్ట్ అయ్యారు. మిద్దె జీవన్, చింతా సైదులు, మేదరి ప్రసాద్, మిద్దె ఆనంద్, కక్కిరేణి భరత్ చంద్ లను పోలీసులు అరెస్టు చేసారు. 2007లో జరిగిన కాంగ్రెస్ నేత మిద్దె రవీందర్ హత్యకు ప్రతీకారంగానే మధు హత్య జరిగింది. తండ్రి హత్యకు ప్రతీకారంగా రవీందర్ కొడుకు మిద్దె జీవన్ మధును హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు.

# జీడిమెట్లలో రియల్ బూమ్

హైదరాబాద్, మే 26 హైదరాబాద్ మహనగరంలో జీడిమెట్ల పేరు వింటే వెంటనే గుర్తొచ్చేది అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతం. ప్రత్యక్షంగా వేలాది మందికి, పరోక్షంగా లక్షలాది మందికి జీవనాధారం. ఇక్కడ పరిశ్రమల్లో పని చేసేందుకు తెలుగు రాష్ట్రాలతో పోటీగా బిహార్, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాల కార్మికులు వలస వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. ఓసారి ఈ కాలనీపై ఓ లుక్కేయండి... భారీ పరిశ్రమల మధ్యలో దాగున్న జీడిమెట్ల కాలనీలకు వెళితే ప్రశాంతమైన పల్లెటూరికి వచ్చామా అనేలా ఆహ్లాదకరమైన అనుభూతి కలుగుతుంది. ఇక్కడ కాలనీల చుట్టూ పరిశ్రమల పొగ, కలుషితమైన నీరు.. ఇదంతా ఒకప్పటి మాట. ఇప్పుడు జీడిమెట్ల అంటే హైదరాబాద్ రియల్ రంగంలో మెరుపు వేగంతో దూసుకుపోతున్న కీలక ప్రాంతం. అందుకే గతంలో వద్దు బాబోయ్ మాకు జీడిమెట్ల జాగా అన్నవాళ్లు.. ఇప్పుడు కొనగలమా ఇక్కడ జాగా అంటూ నోరెళ్లబెడుతున్నారు.ఇక్కడ సొంతిల్లు 10 లక్షల నుండి ఇప్పుడు కోటిన్నరకు పైగా చేరుకుంది. ఇక్కడ అపార్ట్మెంట్ కల్చర్ ఊహించని స్థాయిలో పెరిగిపోయింది. సొంత ఇళ్లు కంటే ఫ్లాట్లు కట్టి అమ్మేస్తున్నారు. కాలుష్యం గతంతో పోల్చితే బాగా తగ్గింది. తాగునీటి సమస్యకు విముక్తి కలిగింది. మంజీరా వాటర్ ప్రతీ ఇంటికీ చేరుతోంది. అపార్ట్మెంట్ లో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ కొనాలంటే జీడిమెట్ల కాలనీలలో ఇప్పుడు 50 లక్షల నుండి 60 లక్షల మధ్య ధర పలుకుతోంది.హైదరాబాద్ లో ప్రైమ్ ఏరియా కూకట్ పల్లికి కూతవేటు దూరంలో ఉన్న జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో, పరిశ్రమలు దాటుకుని లోపల కాలనీలలోకి వెళితే భాగ్యనగరంలో ఓ కొత్త ప్రపంచాన్ని చూసినట్లుటుంది. గత పదేళ్ల కాలంలో జీడిమెట్ల కాలనీలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందాయి. ముఖ్యంగా దశాబ్దాల నుండి వెంటాడుతున్న త్రాగునీరు, పారిశుధ్యం, కాలుష్యం వంటి సమస్యలకు పరిష్కారం లభించింది. ఈ ప్రభావంతో రియల్ ధరలు విపరీతంగా పెరిగాయి. గజం 20వేల నుండి ఏకంగా 75 వేలు, కొన్నిచోట్ల లక్షకు పైగా ధర పలుకుతోంది.

అంటే ఓ 10 గజాలు జాగా కొనాలంటే ఇప్పుడు 75 లక్షలకు పైమాటే.తాజాగా ధరలు ఏ మాత్రం తగ్గలేదు కానీ హైదరాబాద్ వ్యాప్తంగా రియల్ రంగం మందకొడిగా ఉండటంతో కొనుగోళ్లు, అమ్మకాలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. నిర్మాణ వ్యయం కూడా ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగిపోయింది. ఇళ్లు కట్టాలంటే ఒకప్పటి లెక్కలు పూర్తిగా మారిపోయాయి. ధరలు అమాంతం పెరగడంతో ఆ ప్రభావం కొనుగోళ్లు , అమ్మకాలు ఉపాధి అవకాశాలపై స్పష్టంగా కనిపిస్తుంది. బయట నుండి చూస్తున్నవారికి జీడిమెట్ల అంటే విపరీతమైన వాయుకాలుష్యం, భూగర్భ జలాలు పూర్తిగా కలుషితం, అక్కడ ఉండలేమనే అభిప్రాయం ఉంటుంది. కానీ జీడిమెట్ల కాలనీలకు వస్తే ఇక్కడ పూర్తిగా రివర్స్ లో ఇక్కడ ప్రశాంతమైన వాతావారణం కనిపిస్తుంది. పచ్చటి చెట్ల మధ్యలో ఇళ్లు, వాహనాల రద్దీ, ధ్వని కాలుష్యం , ఇవేవీ కనిపించవు, వినిపించవు. అచ్చమైన పల్లెటూరి వాతావరణం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది.పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, ఉపాధి కూలీలు, వారిని నమ్ముకుని నడుస్తున్న కిరాణ వ్యాపారాలు, చిన్న చిన్న హోటల్స్ ఇలా జీడిమెట్ల కాలనీలు హైదరాబాద్ మహానగరం మధ్యలో ఉన్న ఆహ్లాదకర ప్రాంతాలుగా చెప్పవచ్చు. హైదరాబాద్ మహానగరంలో ఓ ప్రాంతం నుండి మరో ప్రాంతానికి కనెక్టివిటీ ఖచ్చితంగా ఉంటుంది.

కానీ ఈ విషయంలో జీడిమెట్ల కాలనీలలో వింత పరిస్థితి కనిపిస్తుంది. పారిశ్రామిక వాడమీదుగా జీడిమెట్ల కాలనీలలోకి ఎంటర్ అయ్యామంటే , అక్కడితో కాలనీ ఎండ్ వరకూ వెళ్లి, మళ్లీ వెళ్లిన దారిలోనే తిరిగి వెనక్కు రావాల్సిందే. మరో మార్గం ద్వారా వేరే ప్రాంతానికి వెళ్లడం జీడిమెట్ల కాలనీలలో అసాధ్యం. సింగిల్ ఎంట్రీ జీడిమెట్ల కాలనీలకు మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు.జీడిమెట్ల కాలనీలలో ఇటీవల కాలంలో ఇంటి అద్దెలు భారీగా పెరిగాయి. సింగిల్ బెడ్ రూమ్ ఇంటి అద్దె 10వేలకు చేరుకుంది. డబుల్ బెడ్ రూమ్ అయితే 15 నుండి 18వేల మధ్య నడుస్తోంది. అపార్ట్మెంట్ లో ఫ్లాట్ అయితే 50లక్షలకు పైమాటే.

ఇలా భారీ పరిశ్రమల చాటున దాగిన జీడిమెట్ల హైదరాబాద్ రియల్ రంగంలో సైలెంట్ గా దూసుకుపోతోంది.

# తెలంగాణలో రేషన్ కార్డుల ఏరివేత

హైదరాబాద్, మే 26 తెలంగాణలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి తెల్ల రేషన్ కార్డులు పొందిన ప్రభుత్వ, భారీగా వేతనాలు పొందే సాఫ్ట్వేర్ ఉద్యోగుల కార్డులను పౌరసరఫరాల శాఖ రద్దు చేస్తోంది. రూ. 6 లక్షల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం ఉండి ఐటీ రిటర్న్ దాఖలు చేసేవారిని, పరిమితికి మించి భూమి ఉన్నవారిని అనర్హులుగా గుర్తిస్తున్నారు. అయితే బ్యాంకు రుణాల కోసం తప్పుడు ఆదాయం చూపిన నిజమైన అర్హులకు అన్యాయం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయి విచారణ జరుపుతున్నారు.తెలంగాణలో నిరుపేదలకు అందాల్సిన తెల్ల రేషన్ కార్డులను దుర్వినియోగం చేస్తున్న అనర్హులపై పౌరసరఫరాల శాఖ ఉక్కుపాదం మోపుతోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తప్పుడు సమాచారంతో కార్డులు పొంది ఇన్నాళ్లు దర్జాగా రేషన్ బియ్యాన్ని, ఇతర ప్రభుత్వ సదుపాయాలను అనుభవిస్తున్న వారి ఏరివేత ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ తనిఖీల్లోగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగుచూశాయి. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న కొందరితో పాటు, నెలకు రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షల వరకు భారీ వేతనాలు తీసుకునే సాఫ్ట్వేర్ ఉద్యోగుల పేరిట కూడా తెల్ల రేషన్ కార్డులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.ఉమ్మడి కుటుంబం నుంచి విడిపోయి ప్రత్యేకంగా కొత్త కార్డులు మంజూరు చేయించుకున్న వారిలో ఈ సాఫ్ట్వేర్ ఉద్యోగులు అధికంగా ఉన్నారు. ఇన్నాళ్లు వీరంతా తమ తల్లిదండ్రుల రేషన్కార్డుల్లో సభ్యులుగా కొనసాగడం వల్ల వీరి అసలు వివరాలు, ఆదాయం బహిర్గతం కాలేదు.

ప్రస్తుతం డేటా విశ్లేషణ ద్వారా వీరి గుట్టు రట్టవడంతో అలాంటి వారి కార్డులను అధికారులు తొలగిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన తాజా నిబంధనల ప్రకారం.. లబ్ధిదారుల వార్షిక ఆదాయం రూ. 6 లక్షల కంటే ఎక్కువగా ఉండి, ఆదాయ పన్ను చెల్లిస్తున్న వారి కార్డులను తక్షణమే రద్దు చేస్తున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 3.20 ఎకరాల కంటే ఎక్కువ తరి భూమి లేదా 7.20 ఎకరాల కంటే ఎక్కువ కుష్కి భూమి ఉన్న వారి రేషన్ కార్డులను కూడా ఏరివేస్తున్నారు. ప్రభుత్వ విచారణతో ఇన్నాళ్లు లబ్ధి పొందిన అనర్హులైన కార్డుదారుల్లో ప్రస్తుతం తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.అనర్హుల ఏరివేత ప్రక్రియలో నిజమైన పేదలకు, అర్హులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం పంపిన లబ్ధిదారుల ప్రాథమిక జాబితాలో సాంకేతిక పొరపాట్ల వల్ల కొందరు అర్హుల పేర్లు కూడా నమోదయ్యాయి. వార్షిక ఆదాయం రూ. 6 లక్షలుగా తప్పుగా చూపిస్తున్న వారి వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పునఃపరిశీలిస్తున్నారు. మరికొందరు లబ్ధిదారులు బ్యాంకుల నుంచి వ్యాపార, వ్యక్తిగత రుణాలు పొందటం కోసం ఐటీ రిటర్న్లలో లేని ఆదాయాన్ని ఉన్నట్లుగా చూపించినట్లు విచారణలో వెల్లడైంది. ఇలాంటి వారికి అధికారులు నేరుగా ఫోన్ చేసి వివరాలు సేకరిస్తున్నారు. లబ్ధిదారులు చెప్పిన సమాధానాలు, వారు సమర్పించిన పత్రాలపై విచారణ అధికారి సంతృప్తి చెందితే వారి కార్డులను యథావిధిగా కొనసాగిస్తున్నారు. అనుమానాస్పద కార్డుల విషయంలో అధికారులు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారు చెప్పిన సమాచారం వాస్తవమా కాదా అనే అంశాన్ని అన్ని కోణాల్లో ఆరా తీస్తూ నివేదికలు సిద్ధం చేస్తున్నారు

# వాహన్ తిప్పలు.. దళారుల రాజ్యం

హైదరాబాద్, మే 26, 'రవాణా శాఖ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా డిజిటల్ సేవలను సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్రీకృత 'వాహన్' పోర్టల్ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. సాంకేతిక సమస్యల కారణంగా ఆన్లైన్ సేవలు సకాలంలో అందకపోవడంతో సామాన్యులు విసిగిపోతున్నారు. ఇదే తరుణాన్ని ఆసరాగా చేసుకుని దళారులు (ఏజెంట్లు) వేలల్లో డబ్బులు తీసుకుంటూ సామాన్యులను దోచుకుంటున్నారు.లర్నింగ్ లైసెన్స్ (ఒఒఖీ), డ్రైవింగ్ లైసెన్స్ పునరుద్ధరణ (రెక్టిఫికేషన్/రిన్యూవల్), చిరునామా మార్పు, డూప్లికేట్ లైసెన్స్ వంటి విభిన్న రకాల సేవల కోసం దేశవ్యాప్తంగా ఒకే విధానం ఉండేలా ఈ పోర్టల్ను రూపొందించారు. రాష్ట్ర రవాణా శాఖ ఇటీవల ఈ విధానంలోకి మారినప్పటికీ, అప్పటి నుంచి సాంకేతిక లోపాలు నిత్యకృత్యంగా మారాయి.గతంలో నిమిషాల్లో పూర్తయ్యే డ్రైవింగ్ టెస్ట్ స్లాట్ బుకింగ్ ప్రక్రియ, ఇప్పుడు అరగంట దాటినా కావడం లేదు. ఎల్ఎల్ఆర్ దరఖాస్తుకు మొబైల్ నంబర్ ఆథెంటికేషన్ కావడం లేదు. సరైన సైజులో ఫోటోలు, సంతకం, ఇతర ధ్రువపత్రాలను అప్లోడ్ చేసినప్పటికీ వెబ్సైట్లో లోపాలు తలెత్తుతున్నాయి.సొంతంగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రయత్నిస్తే వెబ్సైట్ పనిచేయకపోవడం, అదే రవాణా కార్యాలయాల్లోని ఏజెంట్లను ఆశ్రయిస్తే వెంటనే స్లాట్ బుకింగ్ అయిపోతుండటం గమనార్హం. వెబ్సైట్లో ప్రతి సేవకు ఒక నిర్దిష్టమైన ప్రభుత్వ రుసుము ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం దళారులు చెప్పిందే వేదంగా మారుతోంది. ఆన్లైన్ ఫీజుతో సంబంధం లేకుండా ఒక్కో సేవకు ఒక్కో రకమైన ధర నిర్ణయించి వాహనదారుల నుంచి వేల రూపాయలను వసూలు చేస్తున్నారు."నా కుమారుడికి లైసెన్స్ కోసం సొంతంగా ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ చేయడానికి ఎంత ప్రయత్నించినా కాలేదు. కానీ స్థానిక ఆర్టీఓ ఆఫీసులో ఒక ఏజెంట్ను సంప్రదించగానే వెంటనే స్లాట్ బుక్ అయింది. ఇందుకోసం అతనికి రూ. 3 వేలు ఇవ్వాల్సి వచ్చింది. రవాణా శాఖ ఆఫీసుల చుట్టూ తిరగకుండా సొంతంగా చేసుకోవచ్చని చెబుతున్నా, ఆచరణలో మాత్రం దళారులను ఆశ్రయించనిదే పని కావడం లేదు అని"ఆసిఫ్ నగర్కు చెందిన ఒక వాహనదారుడు ఆవేదన వ్యక్తం చేశారు.పోర్టల్లో ఎలాంటి సమస్యలు లేవని రవాణా శాఖ అధికారులు పైకి చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయి పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. జాతీయ సంస్థ 'ఎన్ఐసీ' (ఔఏఅ) నుంచి అవసరమైన టెక్నికల్ సపోర్ట్ తీసుకుంటున్నామని, 'వాహన్' పోర్టల్లో మరిన్ని కొత్త మాడ్యూళ్లను దశలవారీగా ప్రవేశపెడతామని అధికారులు పేర్కొంటున్నా

# నిధుల వేటలో హెచ్ఎండీఏ

హైదరాబాద్, మే 26 హైదరాబాద్ మహానగరంలో చేపట్టబోయే ప్రతిష్టాత్మక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధుల కొరత రాకుండా చూసేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతితో వివిధ విదేశీ బ్యాంకుల నుంచి రుణాలు సేకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ముఖ్యంగా చైనా డెవలప్మెంట్ బ్యాంక్, ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంక్, అలాగే ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ వంటి ఆర్థిక సంస్థలతో సంప్రదింపులు జరుపుతోంది. ఈ ప్రక్రియలో భాగంగా హెచ్ఎండీఏ సీఈఓ రవీందర్ నేతృత్వంలోని ఒక ఉన్నత స్థాయి బృందం చైనాలో పర్యటించనుంది. అక్కడ జరుగుతున్న మౌలిక ప్రాజెక్టులను పరిశీలించడంతో పాటు బ్యాంక్ అధికారులతో ఈ బృందం ప్రత్యేకంగా సమావేశం కానుంది.మహానగర పరిధిలో సుమారు రూ.30,000 కోట్ల వ్యయంతో పలు కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. వీటిలో కొన్నింటికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది.

ప్రధాన ప్రాజెక్టులలో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, ఉత్తర తెలంగాణ వైపు ఎలివేటెడ్ కారిడార్లు, ఔటర్ రింగ్ రోడ్డు రావిర్యాల నుండి ఆమన్ గల్ వరకు 'ఫ్యూచర్' సిటీని అనుసంధానిస్తూ నిర్మించనున్న గ్రీన్ఫీల్డ్ రహదారి, బుద్వేల్ నుంచి మరో రేడియల్ రోడ్డు, ఈసీఐఎల్ నుంచి శీలా లేఅవుట్ వరకు ఎలివేటెడ్ కారిడార్-3 ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్టులన్నింటికీ సకాలంలో నిధులు సేకరించేందుకు గాను ఇప్పటికే సీటీబీ (, బ్యాంక్ ఆఫ్ చైనా వంటి సంస్థలతో ప్రాథమిక చర్చలు జరిపినట్లు తెలుస్తోందిసాధారణంగా దేశీయ బ్యాంకుల ద్వారా తీసుకునే రుణాలపై వడ్డీ రేట్లు 10 శాతానికి పైగానే ఉంటాయి. కానీ, ఏఐఐబీ (ంఏఃః) వంటి అంతర్జాతీయ రుణ సంస్థల్లో కేవలం 4 శాతం వరకే వడ్డీ ఉండటంతో పాటు, రుణం తిరిగి చెల్లించడానికి ఎక్కువ కాలపరిమితి లభిస్తుంది.

ఈ ప్రయోజనాల వల్లే హెచ్ఎండీఏ విదేశీ రుణాల కోసం గట్టి ప్రయత్నాలు చేస్తోంది.గతంలో చైనా బ్యాంకుల నుంచి రుణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపినప్పటికీ ఆ ఫైల్ ముందుకు సాగలేదు. అయితే ప్రస్తుతం వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, ఏఐఐబీ వంటి మల్టీ లాటరల్ బ్యాంకుల వైపు హెచ్ఎండీఏ మొగ్గు చూపుతోంది.

ఏఐఐబీ బ్యాంక్ చైనాకు చెందినదే అయినప్పటికీ, అందులో దాదాపు 100 దేశాలకు సభ్యత్వం ఉన్నందున.. ఈసారి కేంద్ర ప్రభుత్వం నుండి సులువుగా అనుమతులు (పచ్చజెండా) లభించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# హైదరాబాద్పై కేటీఆర్ వ్యూహాత్మక గాలం

హైదరాబాద్, మే 26 తెలంగాణలో అధికారాన్ని కోల్పోయిన తర్వాత గులాబీ పార్టీ తన తదుపరి ప్రధాన లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై గురిపెట్టింది. కూకట్పల్లిలో జరిగిన పార్టీ శ్రేణుల విస్తృత స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు, ప్రకటించిన హామీలు పూర్తిగా గ్రేటర్ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా సాగాయి. గత ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు తమకు అందించిన తిరుగులేని మద్దతును కాపాడుకుంటూనే, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం ద్వారా నగరంలో పట్టు బిగించాలని బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.హైదరాబాద్ నగర అభివృద్ధిలో మౌలిక వసతుల కల్పన అత్యంత కీలకం. గత బీఆర్ఎస్ పాలనలో నగరానికి 24 గంటల నిరంతర విద్యుత్ అందించామని గుర్తుచేసిన కేటీఆర్, రాబోయే రోజుల్లో తాము మళ్లీ అధికారంలోకి వస్తే నగరంలోని ప్రతి ఇంటికి 24 గంటల పాటు నిరంతర తాగునీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. మిషన్ భగీరథ ద్వారా ఇప్పటికే ఇంటింటికీ పైప్లైన్ కనెక్షన్లు ఇచ్చామని, 24 గంటల నీటి సరఫరా బాధ్యతను స్వయంగా తానే భుజాన వేసుకుంటానని ప్రకటించడం ద్వారా నగర ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన నాటి కరెంటు కోతలు, నీటి కొరతలను ప్రజలకు గుర్తు చేస్తూ నాటికీ, నేటికీ ఉన్న వ్యత్యాసాన్ని విశ్లేషించారు.గడిచిన రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ నగరానికి ఒక్క రూపాయి కూడా అదనంగా ఖర్చు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసమర్థ ప్రభుత్వంగా అభివర్ణిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన ఫ్లైఓవర్లు, టిమ్స్ ఆసుపత్రుల రిబ్బన్లు కట్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్తున్నారని ఆరోపించారు. గడిచిన రెండున్నర సంవత్సరాలలో హైదరాబాద్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. ఒకవేళ ఒక్క ఇల్లయినా నిర్మించినట్లు నిరూపిస్తే నేను రాజకీయ సన్యాసం చేస్తానని కేటీఆర్ సవాల్ విసిరారు. మహిళలకు 2500 రూపాయల సాయం, పెన్షన్ల పెంపు వంటి అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ ప్రతి వర్గాన్ని మోసం చేసిందని, అందుకే అవగాహన ఉన్న హైదరాబాద్ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు.హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటి రియల్ ఎస్టేట్ రంగం కాంగ్రెస్ పాలన వల్ల పూర్తిగా దెబ్బతిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల ఉపాధి కోల్పోయిన లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు, సెంట్రింగ్ కార్మికులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే ఈ కార్మికుల కోసం ప్రత్యేక బీమా సౌకర్యంతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని ప్రకటించడం ద్వారా నగరంలోని వలస, కార్మిక ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకునే వ్యూహాన్ని అమలు చేశారు. గత పదేళ్లలో అభివృద్ధిపైనే పూర్తి ఫోకస్ పెట్టామని, ఈసారి అధికారంలోకి వస్తే కష్టపడిన కార్యకర్తలకు, నేతలకు పూర్తి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం.

## పల్టీలు కొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.

## 30 మందికి గాయాలు.




అనంతపురం గుత్తి మండలం వన్నెదొడ్డి గ్రామ సమీపంలో జాతీయ రహదారి 44పై మంగళవారం ఉదయం తీవ్ర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి అనంతపురం వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి బోల్తా పడటంతో బస్సులో ప్రయాణిస్తున్న 30 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి.ఎదురుగా వస్తున్న లారీని తప్పించే క్రమంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో బస్సు మూడు పల్టీలు కొట్టి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో బస్సులో ఉన్న ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే గుత్తి పోలీసులు, 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అయితే పది మంది పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వారిని అనంతపురం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి గల కారణాలపై గుత్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. బస్సు వేగం, డ్రైవర్ నిర్లక్ష్యం, వాహన ఫిట్నెస్ వంటి అంశాలను పరిశీలిస్తున్నారు. రాత్రిపూట లాంగ్ రూట్ బస్సుల్లో డ్రైవర్ అలసట, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల ఇలాంటి ప్రమాదాలు పునరావృతమవుతుండటం ప్రయాణికుల్లో ఆందోళన రేపుతోంది

# నిజమే మా రేవంత్ రెడ్డి వడ్లు కొనట్లేదు

## ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణ నిజమే

## ధాన్యం సేకరణ సరిగా లేదని క్షమాపణ చెప్పిన రాజగోపాల్ రెడ్డి

మునుగోడు ధాన్యం సేకరణపై చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెంలో రైతులకు కేటాయించిన ప్రైవేటు గోదామును మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లు చేయకపోవడాన్ని తమను క్షమించాలని కోరారు. 'రైతుల కష్టాలు వాస్తవమే. ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమైన విషయం వాస్తవం. మేం కూడా చింతిస్తున్నాం. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు నిజమేనని ఆయన అన్నారు.

# అధ్యక్షుల వారి మాటే వేదంగా ముందుగా వెళ్దాం

**పార్టీ క్రమశిక్షణతో నాయకులు, కార్యకర్తలు ముందుకు వెళ్లాలి**

**చిన్నచిన్న భేదాభిప్రాయాలను స్థానికంగానే పరిష్కరించుకోవాలి**

**ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో జనసైనికులు, వీర మహిళలు పాల్గొవాలి**

పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నాయకుల సమావేశంలో రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

'రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు జన సైనికులు, వీర మహిళలు పూర్తిస్థాయి నాయకులుగా ఎదగడానికి ఒక మంచి వేదిక. స్థానికంగా ఉండే ప్రజలతో మమేకం అయ్యేందుకు, పార్టీని ప్రజల్లో మరింత బలోపేతం చేసేందుకు ఇదో సువర్ణ అవకాశంగా భావించాలి' అని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మాత్యులు, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. పంచాయతీల ఎన్నికల కంటే ముందుగా మున్సిపల్ ఎన్నికలు రానున్న తరుణంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉన్న మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో పార్టీని ఎలా ముందుకు తీసుకువెళ్లాలి, ఎక్కడ పోటీ చేయాలి అనే అంశంపై వరుస సమావేశాలు జరిపేందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయించారని మనోహర్ చెప్పారు. పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడిన జన సైనికులు, వీర మహిళలకు ఈ ఎన్నికల్లో పూర్తిస్థాయి అవకాశం కల్పించాలి అని పార్టీ అధ్యక్షులు వారు భావిస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం రాత్రి రాజమండ్రిలో నిర్వహించిన రాజమండ్రి పార్లమెంటు పరిధిలోని నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలలోని కీలకమైన నాయకులు, జనసైనికులు, వీర మహిళలతో సోమవారం సాయంత్రం పవన్ కళ్యాణ్ , నాదెండ్ల మనోహర్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... " ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రత్యేక కమిటీని నియమిస్తారు. క్షేత్రస్థాయి నాయకత్వాన్ని గుర్తించేలా ఈ కమిటీ పని చేస్తుంది. మొదటినుంచి ఎవరెవరు పార్టీకి విధేయంగా పనిచేస్తున్నారు.. పార్టీకి చేసిన సేవలను ఈ కమిటీ పూర్తిస్థాయిలో గుర్తిస్తుంది. దాని తర్వాత రాష్ట్ర స్థాయి నుంచి బూత్ లెవెల్ వరకు అన్ని కమిటీలు పూర్తి చేస్తాం. ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి అవుతుంది.

అవగాహన తెచ్చుకోండి.. ప్రజల్లో నాయకత్వం పెంచుకోండిసమకాలీన అంశాల పట్ల నాయకులుగా కావాలి అనుకునేవారు కచ్చితంగా అవగాహన పెంచుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమైనదే. కూటమి ప్రభుత్వం త్వరలో ఇవ్వబోతున్న కొత్త పింఛన్లు, నిర్మాణంలోని రోడ్లు, రైతులకు వేగంగా పడుతున్న ధాన్యం అమ్మకం డబ్బులు వంటి కీలకమైన అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి. దాని ద్వారా ప్రజల మన్ననలు పొందండి. క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు అర్థం చేసుకోండి. ప్రజలకు అతి దగ్గరగా మీరు ఉండాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ బలం ప్రతి గ్రామ, వార్డు స్థాయి వరకు బలంగా కనిపించాలి. సమష్టి నాయకత్వం, బాధ్యతను తీసుకొని పార్టీని ఉన్నతంగా నిలపాలి. వ్యక్తిగత విషయాలను పార్టీకి ముడి పెట్టవద్దు. ఏ పార్టీకైనా క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యం. దానిని చక్కగా నిర్వర్తిస్తేనే జనసైనికులు, వీర మహిళల బలం తెలుస్తుంది. పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఇచ్చే ప్రతి పిలుపు మనకు మార్గదర్శకం. ఆయన ఎంతో ఆలోచించి ఒక నిర్ణయం తీసుకుంటారు. దానిని పార్టీలోని ప్రతి ఒక్కరూ లైన్ దాటకుండా అనుసరించాలి. సోషల్ మీడియాలో జాగ్రత్తగా వ్యవహరించండి ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా అనేది చాలా కీలకంగా పనిచేస్తుంది. సోషల్ మీడియాలో ఏది పడితే అది మాట్లాడొద్దు. ఒక విషయం మీద మాట్లాడే ముందు పూర్తి సమాచారం తీసుకొని, తెలుసుకొని మాట్లాడండి. ఆచితూచి మాట్లాడడం అనేది చాలా కీలకం. ఏదైనా విమర్శకు కౌంటర్ ఇచ్చేటప్పుడు కూడా చాలా జాగ్రత్తగా ముందుకు వెళ్ళండి. కూటమిలో జనసేన మరింత బలంగా ఎదిగేందుకు పని చేయాలి. జనసేన పార్టీ తరఫున స్పందించి సమయం వచ్చినప్పుడు జన సైనికులు వీర మహిళలు ఎంతో బలంగా స్పందిస్తారు. దానిని అలాగే కొనసాగించండి. అధికారంలో లేనప్పుడే ప్రజల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేశాం. ఇప్పుడు అధికారంలో ప్రజల్లో మమేకమయ్యే పనులు ఎన్నో చేస్తున్నాం. వాటిని ప్రజలకు దగ్గర చేయండి. పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రతివారం రెండు పార్లమెంటరీ నియోజకవర్గాల నాయకులతో ప్రత్యేకంగా సమావేశం కావాలని నిర్ణయించారు. పార్టీ నిర్మాణ ప్రక్రియ వేగం కానుంది. ఈ ప్రయాణంలో చిన్న చిన్న సమస్యలు వస్తే స్థానికంగానే పరిష్కరించుకునేలా ఏర్పాట్లు చేసుకోండి.

పార్టీలో నాయకులు మధ్య కార్యకర్తల మధ్య సమన్వయం చాలా అవసరం. పక్కా ప్రణాళిక ప్రకారం పార్టీని నిర్మాణంలో ముందుకు వెళు _న్నాం. స్థానిక సంస్థల ఎన్నికలకు దీన్ని ఉపయోగించుకోవాలి. స్థానిక సంస్థల్లో ఎక్కడ బలంగా ఉన్నామో అన్ని సీట్లు అడుగుదాం. దీనిలో ఈగోలు, అపోహలు లేకుండా ముందుకు వెళ్దాం. పార్టీకి మరింత బలాన్ని తీసుకొని వద్దాం" అన్నారు.

# జనసేన పార్టీని బలహీనపర్చేందుకు కుట్రలు



నెల్లూరు జనసేన పార్టీని బలహీనపర్చేందుకు కుట్రలు, కులాలు-మతాల పేరుతో మచ్చ వేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని మహా టీవీ డిబేట్లో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల తీవ్రంగా స్పందించారు. ఒక వ్యక్తిని అరెస్ట్ చేస్తే గానీ, బెదిరిస్తే గానీ, కార్యకర్తలను రోడ్డుపై ఈడ్చుకెళ్తే గానీ జనసేన పార్టీ ఆగదు? పవన్ కళ్యాణ్ రి భావజాలాన్ని ఎవరూ ఆపలేరు" అని స్పష్టం చేశారు. జనసేన పార్టీని రాళ్లు వేసి, తప్పుడు ప్రచారాలతో దెబ్బతీయాలనే ప్రయత్నాలు చేస్తున్న వారిపై ఘాటుగా స్పందిస్తూ? "పవన్ కళ్యాణ్ వ్యక్తిగత ద్వేష రాజకీయాలు చేయరు. సమాజ మార్పు కోసం, భవిష్యత్ తరాల కోసం రాజకీయాల్లోకి వచ్చారు" అని పేర్కొన్నారు. సమాజాన్ని మార్చాలంటే ముందు మనం మారాలి? ఓపిక, క్రమశిక్షణ, బాధ్యతతోనే జనసేన ముందుకు వెళ్తుంది" అన్న పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను గుర్తుచేస్తూ? పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడుతున్న కార్యకర్తలకు ఎల్లప్పుడూ న్యాయం జరిగేలా నాయకత్వం పని చేస్తోందన్నారు. ప్రకాశం జిల్లా కమిటీల రద్దు నిర్ణయం కూడా పార్టీ బలోపేతం, క్రమశిక్షణ కోసమే తీసుకున్న నిర్ణయమని తెలిపారు. పదవుల కోసం కాదు? ప్రజల కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసేన పార్టీ పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఉండగలిగినవారే ఉండండి? పోరాటం ఇంకా కొనసాగుతుంది" అనే పవన్ కళ్యాణ్ పిలుపుతో కార్యకర్తలు మరింత బలంగా

# గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకంగ్ డ్రైవ్

## 187 కేసులు నమోదు



గుంటూరు జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో "ఓపెన్ డ్రింకింగ్" (బహిరంగంగా మద్యం సేవించడం) పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ సందర్భంగా మొత్తం 187 కేసులు, 194 మందిపై కేసులు నమోదు చేశారు. అందులో 34 ఎఫ్ఐఆర్ కేసులు, 153 పెట్టి కేసులు నమోదయ్యాయి,. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వ్యక్తులపై కఠినంగా వ్యవహరించి, భవిష్యత్తులో ఇటువంటి చర్యలు కొనసాగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు. జిల్లాలోని వల్నరబుల్ ప్రాంతాలు, కాలనీలు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారు,జిల్లా రహదారులు గ్రామీణ రహదారులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి, ఓపెన్ డ్రింకింగ్ను అరికట్టేందుకు చర్యలు చేపట్టారు. ఈ చర్యల ద్వారా నేరాల నియంత్రణకు దోహదం చేయడమే ప్రధాన లక్ష్యంగా పోలీసులు పని చేశారు. ప్రజల రక్షణ మరియు భద్రత దృష్ట్యా ఇటువంటి ప్రత్యేక డ్రైవ్లు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని, ప్రజలు చట్టాలను గౌరవించి సహకరించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్ట విరుద్ధం. సమాజ శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరుతున్నారు..

# గవర్నర్ ని కలిసిన కవిత



హైదరాబాద్ లోక్ భవన్లో గవర్నర్ శివప్రతాప్ శు క్లా ను తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత కలిసారు. వెలుగుమట్ల, కడ్లాపూర్, ట్రిపుల్ ఆర్ బాధితులతో కలిసారు. లవడం జరిగింది. వెలుగుమట్లలో ఇండ్లు కోల్పోయిన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, పరిగి మండలం కడ్లాపూర్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు జారీ చేసిన భూసేకరణ నోటీసులను రద్దు చేయాలని, ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్పు మరియు భూసేకరణ సమస్యలపై బాధితులతో కలిసి వినతిపత్రం అందజేశారు.

# వర్కింగ్ ఉమెన్ భద్రత సంరక్షణ ప్రభుత్వ బాధ్యత - మంత్రి సీతక్క

## బంజారాహిల్స్‌లో వర్కింగ్ ఉమెన్ హాస్టల్, సఖి కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



మహిళా వారోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్-12లో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ "సఖి నివాస్", వన్ స్టాప్ సెంటర్ "సఖి కేంద్రం"ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, చైల్డ్ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి,చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యులు బండి అపర్ణ, వందన గౌడ్ మరిపల్లి చందన, సరిత, ప్రేమ్ లత అగర్వాల్, ఉమెన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం హైదరాబాద్‌కు వచ్చే మహిళలకు సురక్షిత వసతి కల్పించేందుకు ప్రభుత్వం వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ హాస్టల్‌లో సుమారు 150 మంది మహిళలకు వసతి సౌకర్యం కల్పించామని తెలిపారు. చిన్న పిల్లలతో వచ్చే తల్లులు కూడా ఇక్కడే బస చేసే విధంగా ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

మహిళల భద్రత, గౌరవం, ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వావలంబన కోసం తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. మహిళలు ఎదుగుతుంటే కొందరు సహించలేక విమర్శలు చేస్తున్నారని, కానీ మహిళల శక్తి ముందు అలాంటి విమర్శలు నిలవవని అన్నారు. మహిళా అభ్యున్నతిని ఓర్చుకోలేని విపక్షాలకు మహిళలే తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాల పరిమితిని పెంచిందని తెలిపారు. మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, పెట్రోల్ బంకులు, మహిళా సూపర్ మార్కెట్లు వంటి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఒకప్పుడు ఖర్చులకోసం కోసం ఇతరులను ఆశ్రయించే స్థితి నుంచి.. ఇంటి ఖర్చులు భరించే స్థాయికి, పిల్లల చదువు బాధ్యతలు చూసుకునే స్థాయికి, నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి మహిళలను తీసుకెళ్తున్నామని అన్నారు. సంపద సృష్టించే శక్తిగా మహిళలను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని, రాష్ట్రం సంపన్నమవుతుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో మహిళ ఎదగాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు.

మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ విద్యుత్ ప్లాంట్లను బుధవారం నాడు ప్రారంభించనున్నామని, మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభిస్తామని జూన్ 5న మహిళలకు ఆర్టీసీ బస్సులను సీఎం రేవంత్ రెడ్డి అందజేస్తారని మంత్రి సీతక్క వెల్లడించారు. మహిళా ఉన్నతే తెలంగాణ ప్రగతి అని, గ్రామ గ్రామాన మహిళలు సాధిస్తున్న విజయాలను సమాజానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చా

# భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం

ఎల్బీనగర్ కోహెడలో చేపట్టబోయె ఫ్రూట్ మార్కెట్ ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి,ఎమ్మెల్యే తో కలిసి పర్యటించారు. వచ్చే నెల 3 తారీకు రోజున సీఎంచేతుల మీదుగా ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ శంకుస్థాపన జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 239 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్,సబ్ రిజిస్టర్ ,ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం కలెక్టర్ హామీ ఇచ్చారు. రాజకీయ పార్టీల నాయకుల మాటలు విని ఇబ్బందులు పడవద్దని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించరు. ఇందులో కొంతమంది రైతులు తమ స్థలాలు కోల్పోతున్నారని ఆందోళన దిగిన రైతులకు కలెక్టర్ విషయం తెలిసిందని వారందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. మూడో తారీకు జరిగే శంకుస్థాపనలో జిల్లాల నుండి రైతులు తరలి వస్తారని తెలిపారు.

## శంషాబాద్ ఎయిర్ పోర్టు లో ఎబోలా స్కానింగ్ ఏర్పాట్లు

హైదరాబాద్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎబోలా వ్యాధి స్కానింగ్ ఏర్పాట్లు చేసారు. ఆఫ్రికా నుంచి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు వస్తున్న ప్రయాణికులను స్కాన్ చేసి వ్యాధిని ఎయిర్పోర్ట్ అధికారులు గుర్తిస్తున్నారు. ఎబోల వ్యాధి నిర్ధారణ అయితే క్వారంటైన్ కు పంపిస్తున్నారు. ఆఫ్రికా దేశంలో విస్తరిస్తున్న యబోలా కారణంగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో వివిధ దేశాల నుంచి శంషాబాద్ కు వచ్చే ప్రయాణికులకు ఎబోలా స్క్రీనింగ్ చేస్తున్నారు,

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచంద్రరావు విమర్శలు..

హైదరాబాద్ నగర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచంద్రరావు విమర్శించారు. కూకట్‌పల్లిలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అదే తరహా మోసాలకు పాల్పడుతోందన్నారు. హైదరాబాద్‌లోని పేద ప్రజలకు ఈ రెండు పార్టీలు అన్యాయం చేశాయని విమర్శించారు. మజ్లిస్ పార్టీ ఒత్తిడితోనే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తుగ్లక్ పాలన చేశారని, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మహా తుగ్లక్ లా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. నగర డివిజన్ల ఏర్పాటుపై అధికారులకే స్పష్టత లేదన్నారు.హైదరాబాద్ ప్రజలు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడంలో విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు మజ్లిస్ ముఖ్యమేగానీ, హైదరాబాద్ ప్రజలు ముఖ్యంకాదని విమర్శించారు. కాలుష్య నియంత్రణలో కూడా ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందన్నారు.గత ప్రభుత్వం రియల్ ఎస్టేట్ పేరుతో జేబులు నింపుకుందని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందన్నారు. ఒక్క వర్షం పడితే నగరం మునిగిపోతున్న పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చగలిగేది బీజేపీ మాత్రమేనని పేర్కొంటూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతివ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మజ్లిస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. అవినీతి రహిత పాలనను బీజేపీ మాత్రమే అందించగలదని తెలిపారు.

## ఇబ్రహీంపట్నం కూలింగ్ కెనాల్ వద్ద తప్పిన పెను ప్రమాదం - డివైడర్ ఎక్కిన సితార బస్సు

ఇబ్రహీంపట్నం,మే, 26 ఇబ్రహీంపట్నం కూలింగ్ కెనాల్ వంతెన వద్ద విజయవాడ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి డివైడర్ ఎక్కడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో ఉన్న 38 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.ఎ౦ఖ 39 ౧ఐ 3741 నంబర్ గల సితార ట్రావెల్స్ బస్సు విజయవాడ వైపు వెళ్తుండగా ఇబ్రహీంపట్నం కూలింగ్ కెనాల్ వంతెన వద్ద అదుపుతప్పింది. ఒక్కసారిగా బస్సు డివైడర్‌ను ఢీకొట్టి దానిపైనే నిలిచిపోయింది. బస్సు ముందు భాగం వంతెన అంచున వేలాడుతూ ప్రమాదకరంగా ఆగిపోయింది.38 మందికి తప్పిన ముప్పు: ప్రమాద సమయంలో బస్సులో 38 మంది ప్రయాణికులు ఉన్నారు. డ్రైవర్ చాకచక్యంతో పాటు డివైడర్ అడ్డుగా ఉండటంతో బస్సు కెనాల్‌లో పడకుండా ఆగిపోయింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాలేదని సమాచారం.

# మిస్, మిసెస్ స్ట్రాంగ్ విజేతలు వీరే



మిస్, మిసెస్ స్ట్రాంగ్, బ్యూటిఫుల్ ఇండియా సీజన్ 2 విజేతల మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సీజన్ గ్రాండ్ ఫినాలే ఇటీవల కొంపల్లిలో నిర్వహించగా హైదరాబాద్, బెంగళూరు, పుణె నగరాల నుంచి పోటీ దారులు పాల్గొని తమ ప్రతిభ, ఆత్మవిశ్వాసం, అందం. వ్యక్తిత్వం, ధైర్యాన్ని ప్రదర్శించారు. అందులో విజేతలను కుందన్బాగ్లోని ప్రణిత మేకప్ స్టూడియోలో ప్రకటించారు. ఫినాలే విజేతలుగా మిస్ కేటగిరీలో విజేత కె.శ్రీలహరి, ఫస్ట్ రన్నరప్ సి. ప్రియాంక సెకండ్ రన్నరప్ దివ్యశ్రీ పెండ్యాల నిలిచారు. మిసెస్ కేటగిరీలో విజేత స్నేహ తుమ్మూర్, ఫస్ట్ రన్నరప్ పూనమ్ పాండే, సెకండ్ రన్న రప్ డా. సంధ్య ప్రియ దర్శి మిసెస్ ఎలైట్ కేటగిరీలో విజేత ఎస్వీ ప్రియదర్శిని, ఫస్ట్ రన్నరప్ కె.ఆశా జ్యోతి, సెకండ్ రన్నరప్ బి. ఆర్తి కుమార్, మిసెస్ టైమ్స్ కేటగిరీలో విజేత డా.పద్మజా అడిరెడ్డి, ఫస్ట్ రన్నరప్ జి.రామలక్ష్మి, సెకండ్ రన్నరప్ శారద యేగుర్ల గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విజేతలు తమ విజయ ప్రయాణం, ఎదుర్కొన్న సవాళ్లు, ఈ వేదిక తమ జీవితాల్లో తీసుకొచ్చిన మార్పులను పంచుకున్నారు. మహిళల సాధికా రత, సంస్కృతి, సామాజిక బాధ్యతలకు ప్రతీకగా గ్రాండ్ ఫినాలే జరిగిందని పేర్కొన్నారు. ఆనంతరం సంస్థ వ్యవస్థాపకురాలు కిరణ్మయి అలివే లుతో కలిసి హ్యాండ్లూమ్ వాక్ నిర్వహించారు.

## భూదాన్ భూముల వ్యవహారంలో కీలక మలుపు

## భూదాన్ భూముల కేస్ లో తెర మీదకు నౌ హీరా షేక్ పేరు

హైదరాబాద్ భూదాన్ భూముల వ్యవహారం కీలక మలుపు తిరిగింది. భూదాన్ భూముల కేస్ లో తెర మీదకు నౌ హీరా షేక్ పేరు బయటికి వచ్చింది. నిషేధిత భూములను అక్రమంగా హీరా గ్రూప్ నౌ హీరా షేక్ అనుచరులకు రిజిస్ట్రేషన్ చేసినందుకే ఐఏఎస్ అమోయ్ కుమార్ ఈడీ విచారణ చేసింది. సోమవారం నాడు దాదాపు 9 గంటల పాటు అమోయ్ కుమార్ ను ఈడీ విచారించింది. మరోవైపు, నౌ హీరా షేక్ కు సంబందించి కొన్ని ఆస్తులను ఇప్పటికే ఈడీ అటాచ్ చేసింది. అవి అటాచ్ లో ఉన్నాయి అని తెలిసినా విక్రయించేందుకు అనుమతులు జారీ చేశారని కూడా అమోయ్ కుమార్ పై ఆరోపణలు వున్నాయి. వాటి గురించి సైతం అమోయి కమార్ ను ఈడీ ప్రశ్నించినట్లు సమాచారం. రంగారెడ్డి కలెక్టర్ గా ఉన్న సమయంలో ఈ అనుమతులు జారీ చేసినట్టు గుర్తించారు. భూదాన్ భూముల వ్యవహారంలోను నౌ హీరా గ్రూప్ వారికి నిషేధిత భూములు కట్టబెట్టినట్టు అమోయి కమార్ పై ఆరోపణలు వున్నాయి.

# జలధరజలహారతి కార్యక్రమంపై అట్లూరు మండలంలో సమీక్ష



బద్వేలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జలధర?జలహారతి కార్యక్రమంపై గౌరవ బద్వేల్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఆర్డీఓ,ఏ. చంద్రమోహన్ ఆధ్వర్యంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల ఎంపీడీవో శ్రీ వెంగముని రెడ్డి గారు, డీఈఈ రమణ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈఈ షేక్ కరీముల్లా అట్లూరు మండలంలోని వివిధ గ్రామపంచాయతీల పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అలాగే వివిధ గ్రామపంచాయతీల నీటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, అట్లూరు మండలానికి మొత్తం 64 పనులు మంజూరు చేయబడినట్లు తెలిపారు. అందులో ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ కింద 15 పనులు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా 46 పనులు మంజూరు చేయబడినట్లు పేర్కొన్నారు.ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ కింద చేపట్టే పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌కు సంబంధించిన పనులను కూడా ఈ నెల 29వ తేదీలోపు త్వరితగతిన ప్రారంభించేందుకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నీటి సంఘాల అధ్యక్షులను ఆదేశించారు.అదేవిధంగా, నీటి సంఘాల అధ్యక్షులు అందించిన సూచనలను పరిశీలించి, మండలంలో అదనంగా ఇరిగేషన్ పనుల అవసరం ఉంటే వాటిని కూడా మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.సమావేశానికి అట్లూరు మండల ఎంపీడీవో వెంగముని రెడ్డి సభాధ్యక్షత వహించారు.

## కరీంనగర్ పిఎంజె దోపిడీ కేసు పోలీస్ కస్టడీ కి ప్రధాన నిందితుడు




కరీంనగర్ పీఎంజే దోపిడీ కేసులో కీలక నిందితుడైన కరీంనగర్ పోలీసులు నేడు కస్టడీలోకి తీసుకొని ఉన్నట్లు సమాచారం విహారలోని పురుష్య జైల్లో ఉన్న అతనిపై పిటి వారెంట్ అమలుకు అనుమతులు లభించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అతడి గ్యాంగ్ కు చెందిన ముగ్గురు అరెస్ట్ అయ్యారు స్టోరీలో వాడిన పిస్టల్ బంగారు ఆభరణాలు తరలించిన కారణం గుర్తించేందుకు బీహార్ మహారాష్ట్ర పశ్చిమబెంగాల్ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

# ధాన్యం కొనుగోలు యుద్ధప్రాతికన లిఫ్ట్ చెయ్యాలి



సిద్దిపేట ధాన్యం కొనుగోలు యుద్ధప్రాతికన లిఫ్ట్ చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం చిన్నకోడూరు మండలంలోని ఆధునిక వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం మరియు జిల్లా కేంద్రంలోని ఆధునిక వ్యవసాయ మార్కెట్ కమిటీ లో కొనుగోలు మరియు దిగుమతి ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో ధాన్యం కొనుగోలు సజావుగా జరుగుతుందని, కానీ జిల్లాలో వాతావరణ శాఖ అకాల,వడగండ్ల వానలు కురిసే ఆస్కారం ఉన్నట్లు హెచ్చరికలు జారీచేసిందని వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని కొనుగోలు వేగవంతం చెయ్యాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా ఏఎంసి లలో ప్రస్తుతానికి ఉన్న ధాన్యాన్ని వెంటనే లిఫ్ట్ చేసి స్థానిక గోదాం లో దిగుమతి చెయ్యాలని ఆదేశించారు.చిన్నకోడూరు ఏఎంసి వద్ద రోడ్లపైన ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే గన్నీలలో నింపి లిఫ్ట్ చేసేందుకు రెడీ గా ఉండాలని తెలిపారు. చిన్నకొడూరు గ్రామంలో ఎక్కువ మొత్తంలో ధాన్యం ఉన్నందున గోదాం లో దిగుమతికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఎత్తు ప్రాంతాల్లో ధాన్యంన్నీ ఉంచి టర్పాలిన్ కప్పాలని, అకాల వర్షాల వరదలలో ధాన్యం కొట్టుకుపోకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా రైతాంగానికి సూచించారు.వరి, మక్కలు కొనుగోలు ఒకే సారీ చేయడం మూలంగా హమాలీ, లారీల కొరత ఏర్పడిన ఒక్కొక్కటిగా ఒక ప్రణాళిక ప్రకారం కొనుగోలు వేగవంతం చేస్తున్నామని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం సన్ ఫ్లవర్ సైతం కొనుగోలుకు అనుమతినిచ్చింది కావున పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రైతులు సంయమనం పాటిస్తూ అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధికి మలుపు అన్నమాట నిలబెట్టుకుంటున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారిమఠం ఉ పుట్టా సుధాకర్ యాదవ్ నాయకత్వంలో మైదుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని మరోసారి రేకులకుంట పంచాయతీ బాలాజీ నగర్ గ్రామం నిరూపించింది. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు, బ్రహ్మంగారిమఠం మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి సూచనలతో ఎన్నో రోజులుగా నిరుపయోగంగా ఉన్న మోటార్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.వేసవి తీవ్రత పెరుగుతున్న వేళ గ్రామ ప్రజలు నీటి ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నూతన బోరు మరియు మోటార్ ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేశారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాయకుడు అంటే ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం మాత్రమే కాదు? ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి వెంటనే స్పందించేవాడే నిజమైన ప్రజానాయకుడు అంటూ గ్రామస్తులు ఎమ్మెల్యే సేవలను కొనియాడుతున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో చెప్పిన పుట్టా గెలుపు.. మైదుకూరు అభివృద్ధికి గెలుపు అనే నినాదాన్ని ఇప్పుడు కార్యరూపంలో చూపిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి తో కలిసి ఎంపీడీవో రామచంద్రారెడ్డి నూతన మోటార్‌ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి, ఈసి జగన్ అమరావతి, గురయ్య, పెరుగు నాగేంద్ర, ఓబులేసు, శివ, మధు, రఫీ, భాస్కర్, నాయుడు, పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జొన్నగిరిలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక...

## తహసిల్దార్ రవి

## భూ సమస్యల దరఖాస్తుల స్వీకరణ.



తుగ్గలి: తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు గురువారం రోజున "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించనున్నట్లు తుగ్గలి తహసిల్దారు రవి పాత్రికేయులకు తెలియజేశారు.మంగళవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో గుత్తి ఎర్రగుడి,పగిడిరాయి గ్రామాలు మరియు వాటి మజరా గ్రామాల ప్రజలు పాల్గొని వారి భూ సమస్యలు,ఇతర ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులకు దరఖాస్తులు అందజేయవచ్చని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు మరియు రెవెన్యూ సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన తెలియజేశారు.కావున సంబంధిత గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించాలని తుగ్గలి తహసిల్దార్ రవి తెలియజేశారు.

# మహిళపై దారుణ దాడి చైన్ స్నాచింగ్కు యత్నం

మేడ్చల్ మహిళపై దారుణంగా దాడి చేసి తరువాత చైన్ స్నాచింగ్ కు ప్రయత్నం జరిగింది. కొంపల్లి జయభేరి కాలనీలో ఆయిల్ షాప్ నిర్వహిస్తున్న యజమానురాలిపై దుండగుడు దారుణంగా దాడి చేసి, చైన్ స్నాచింగ్కు ప్రయత్నించాడు. బాధిత మహిళ కేకలు విని స్థానికులు అక్కడికి చేరుకుని, నిందితుడిని చితకబాది పోలీసులకు అప్పగించారు.

## ఏపీలో మరో బస్సు ప్రమాదం

అనంతపురం జిల్ల గుత్తి వద్ద కేకే ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. డ్రైవర్ నిద్రమత్తు వల్ల పొలాల్లోకి దూసుకెళ్లిన తరువాత ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. ఘటనలో పదిహేను ది ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్యసు హైదరాబాద్ నుంచి ధర్మవరం వెళ్తుండగా ఘటన జరిగింది.

# కీరవాణి రిలీజ్ చేసిన "చెన్నై లవ్ స్టోరీ" మూవీ నుంచి 'వదలనే' పాట



హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా "కలర్ ఫొటో", "బేబి" వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన మేకర్స్ ఎస్ కేఎన్, సాయి రాజేశ్ కాంబినేషన్ లో రూపొందుతున్న సినిమా "చెన్నై లవ్ స్టోరీ". ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై ఎస్ కేఎన్, సాయి రాజేశ్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. మెలొడీ బ్రహ్మ మణిశర్మ "చెన్నై లవ్ స్టోరీ" సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమా సెకండ్ సింగిల్ 'వదలనే..' పాటను సోమవారం హైదరాబాద్ లో జరిగిన గ్రాండ్ ఈవెంట్ లో ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి చేతుల మీదుగా లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్స్ మాధవపెద్ది సురేష్, కల్యాణి మాలిక్, అనూప్ రూబెన్స్, హరి గౌర, మార్క్ కె రాబిన్, సింజిత్ యెర్రమల్లి, చేతన్ భరద్వాజ్, స్వీకర్ అగస్తీ, సురేష్ బొబ్బిలి, వివేక్ సాగర్, శ్రీచరణ్ పాకాల, తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా

మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మాట్లాడుతూ – బేబి సినిమా చూసిన తర్వాత సాయి రాజేశ్ ఫ్యాన్స్ లో నేనూ ఒకరిగా మారిపోయాను. ఈ సినిమా సాంగ్స్, విజువల్స్ చూస్తుంటే బేబి సినిమా స్టాండర్డ్ లోనే "చెన్నై లవ్ స్టోరీ" ఉంటుందని, ఇదొక ఫీల్ గుడ్ మూవీ అని అర్థమవుతోంది. నా ఫ్రెండ్ మణిశర్మ చేసిన 'వదలనే..' పాట హాంటింగ్ గా ఉంది. ఈ పాటను మ్యూజిక్ లవర్స్, మ్యూజిక్ ప్లాట్ ఫామ్స్ వదలనే అనాలి. అంత పెద్ద విజయం సాధించాలి. ఈ చిత్రంలో ఏడు పాటలు ఉంటాయి. ఒక లవ్ స్టోరీలో ఏడు పాటలు ఉంటాయంటే ఇంక చెప్పక్కర్లేదు ఈ సినిమా బ్లాక్ బస్టర్ అనుకోవచ్చు. ఎందుకంటే లవ్ స్టోరీకి ప్రాణమే సంగీతం. మ్యూజిక్ ఈ సినిమాకు చక్కగా కుదిరింది. హీరో హీరోయన్స్ కూడా ఫ్రెష్ పెయిర్ గా కనిపిస్తున్నారు. చూడటానికి బాగున్నారు. హీరో హీరోయిన్స్ ఎక్స్ ప్రెషన్స్, విజువల్స్ బాగున్నాయి. ఈ వేదిక మీద ఇంతమంది మ్యూజిక్ డైరెక్టర్స్ మిత్రులను కలుసుకోవడం సంతోషంగా ఉంది. చెన్నై లవ్ స్టోరీ మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి మాట్లాడుతూ – ఈ కార్యక్రమంలో ఇంతమంది మ్యూజిక్ డైరెక్టర్స్ ను కలుసుకోవడం ఆనందంగా ఉంది. నేను చిన్నప్పుడు పాడిన మొదటి పాట మణిశర్మ గారు కంపోజ్ చేసిందే. రామ్మా చిలకమ్మా పాట నాకు చిన్నప్పుడు ఫేవరేట్ సాంగ్. ఈ వేదిక మీద ఉన్న ప్రతి మ్యూజిక్ డైరెక్టర్ కంపోజిషన్ నాకు ఇష్టం. చెన్నై లవ్ స్టోరీ మూవీకి మణి గారు సూపర్బ్ మ్యూజిక్ ఇచ్చారు. వదలనే పాట పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ హరి గౌర మాట్లాడుతూ – మణిశర్మ గారి మ్యూజిక్ గురించి మాట్లాడేంత అర్హత నాకు లేదు. ఆయన పాటలు విని సంతోషించడమే. నా స్నేహితుడు రవి నంబూరి ప్యాషన్ ఈ సినిమాలోని ప్రతి ఫ్రేమ్ లో కనిపిస్తోంది. సాంగ్స్ లోని మాంటేజ్ షాట్స్ లో రవి నంబూరి విజన్ కనిపిస్తోంది. ఈ సినిమా టీమ్ కు ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ మాధవపెద్ది సురేష్ మాట్లాడుతూ – మణిశర్మ నాకు మంచి మిత్రుడు, ఫ్యామిలీ ఫ్రెండ్. చిరకాలం గుర్తుండిపోయే పాటలు చేసే మ్యూజిక్ డైరెక్టర్స్ లో మణి ముందు వరుసలో ఉంటారు. ఎన్నో సినిమాలను మ్యూజికల్ హిట్ చేసిన ఘనత మణిశర్మది. చెన్నై లవ్ స్టోరీ చిత్రానికి ఆయన చేసిన సాంగ్స్ వింటుంటే ఈ సినిమా కూడా మ్యూజికల్ బ్లాక్ బస్టర్ అని అర్థమవుతోంది. అనంత శ్రీరామ్ సాహిత్యం బాగుంది. కిరణ్ అబ్బవరం నేచురల్ యాక్టర్. ఆయన చేసిన మూడు సినిమాలు నేను చూశాను. శ్రీ గౌరి ప్రియ ప్రతిభ గల హీరోయిన్. ఈ ఈవెంట్ కు ఇంతమంది మ్యూజిక్ డైరెక్టర్స్ పిలవడంలోనే దర్శక నిర్మాతల అభిరుచి తెలుస్తోంది. ఈ సినిమా టీమ్ అందరికీ సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ మార్క్ కె రాబిన్ మాట్లాడుతూ – మణిశర్మ గారి పాటలు వింటూ పెరిగాం. ఈ రోజు ఆయనతో కలిసి ఈ వేదిక మీద మాట్లాడటం గౌరవంగా భావిస్తున్నా. వదలనే పాట బ్యూటిఫుల్ గా ఉంది. మణి గారి మెలొడీస్ అన్నీ చాలా బాగుంటాయి. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ స్వీకర్ అగస్తీ మాట్లాడుతూ – మణిశర్మ గారి శిష్యుడిని నేను. ఆయన దగ్గర వర్క్ చేశాను. ఆయన పాటలు అంటే ఫ్యాన్ బాయ్ అయిపోతాను. ఈ సినిమాలోని తొలి ప్రేమేం తోపు కాదే పాట రిలీజైనప్పుడు నా మూవీ సాంగ్ షేర్ చేయడం పక్కన పెట్టి ఈ పాట షేర్ చేశాను. అందరినీ పిలిచి వినిపించాను. మణి గారి పాటలు అంటే నాకు అంత ఇష్టం. ఈ చిత్రంతో మరోసారి మణిగారి పాటలను అంత బ్యూటిఫుల్ గా మన ముందుకు తీసుకొస్తున్న హీరో కిరణ్ గారికి, ఇతర టీమ్ అందరికీ థ్యాంక్స్. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ శ్రీచరణ్ పాకాల మాట్లాడుతూ – నేను ఇండస్ట్రీకి వచ్చి పదిహేనేళ్లవుతోంది. మ్యూజిక్ డైరెక్టర్ గా యాభై సినిమాలు కంప్లీట్ చేశాను. నా వర్క్ అంతా మణిశర్మ గారికి డెడికేట్ చేస్తున్నా. ఈ వదలనే సాంగ్ నాకు బాగా నచ్చింది. ఎప్పటికీ ఈ పాట వింటూనే ఉంటాను. చెన్నై లవ్ స్టోరీ సినిమా ఐకానిక్ మ్యూజిక్ సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నా. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ వివేక్ సాగర్ మాట్లాడుతూ – వదలనే సాంగ్ లాంఛ్ ఈవెంట్ లో పాల్గొనడం సంతోషంగా ఉంది. మణిశర్మ గారికి నేను పెద్ద అభిమానిని. ఈ సాంగ్ బ్యూటిఫుల్ గా ఉంది. చెన్నై లవ్ స్టోరీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ మాట్లాడుతూ – మణిశర్మ గారు తన జీవితం అంతా మ్యూజిక్ కోసమే అంకితం చేశారు. ఆయన మెలొడీ సాంగ్స్ మనసుకు హత్తుకునేలా ఉంటాయి. నాలాంటి కొత్త మ్యూజిక్ డైరెక్టర్స్ అందరికీ ఎంతో ఎంకరేజ్ మెంట్ ఇస్తుంటారాయన. ఈ సినిమా సాంగ్స్ కూడా చాలా బాగున్నాయి. హీరో కిరణ్ గారితో నేను వర్క్ చేశాను. ఆయనకు మంచి మ్యూజిక్ టేస్ట్ ఉంది. కొత్త వాళ్లను ఎంకరేజ్ చేసే మనసు ఉంది. కిరణ్ గారు ఈ చిత్రంతో హీరోగా ఇంకా పెద్ద పొజిషన్ కు వెళ్లాలని కోరుకుంటున్నా. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ – మణిశర్మ గారి మ్యూజిక్ కు నేను బానిసను. ఆయన కొత్త సినిమా ఆడియో రిలీజ్ అయితే కిలోమీటర్ల కొద్ది దూరం వెళ్లి క్యాసెట్ కొని తెచ్చుకునేవాళ్లం. నాపైనే కాదు ఇక్కడున్న ప్రతి మ్యూజిక్ డైరెక్టర్ పైన మణి గారి ప్రభావం తప్పక ఉంటుంది. నన్ను ఇలాంటి మంచి కార్యక్రమానికి పిలిచిన ప్రొడ్యూసర్స్ కు థ్యాంక్స్. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ – నేను కీ బోర్డ్ ప్లేయర్ అయ్యేందుకు మణిశర్మ గారే స్ఫూర్తిగా నిలిచారు. వదలనే పాట చాలా బాగుంది. ఈ పాటలో కిరణ్, శ్రీ గౌరి ప్రియ పెయిర్ అమేజింగ్ గా అనిపించారు. ఇంటెన్స్ లవ్ స్టోరీలా ఈ సినిమా ఉంటుందని అనిపిస్తోంది. చెన్నై లవ్ స్టోరీ సినిమా మ్యూజికల్ బ్లాక్ బస్టర్ వైబ్స్ కనిపిస్తున్నాయి. ఈ సినిమా మ్యూజికల్ బ్లాక్ బస్టర్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ కల్యాణి మాలిక్ మాట్లాడుతూ – ఎస్ కేఎన్, సాయి రాజేశ్ సినిమా అంటే బ్యూటిఫుల్ విజువల్స్, బ్యూటిఫుల్ మ్యూజిక్ ఎక్స్ పెక్ట్ చేయవచ్చు. చెన్నై లవ్ స్టోరీలోనూ ఆ రెండూ ఉన్నాయి. మణిశర్మ గారు వదలనే పాట అద్భుతంగా కంపోజ్ చేశారు. కిరణ్, శ్రీ గౌరి ప్రియ బాగా నటించారు. ఇమేజ్ గురించి ఆలోచించకుండా కేవలం స్క్రిప్ట్ ను ఫాలో అవుతూ ఈ సినిమా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మూవీ మంచి విజయం సాధించాలి. అన్నారు.

డీవోపీ డేనియల్ విశ్వాస్ మాట్లాడుతూ – డైరెక్టర్ రవి నంబూరి స్క్రిప్ట్ చెప్పిన తర్వాత ఫస్ట్ వినిపించిన సాంగ్ ఇదే. మణిగారి కంపోజిషన్ నా విజువల్స్ ను ఎంతో ఇన్స్ పైర్ చేసింది. ఈ పాట వింటుంటే మీకు కలిగే వైబ్స్ థియేటర్స్ లో చూస్తున్నప్పుడు టెన్ టైమ్స్ ఎక్కువ ఉంటాయి. ఈ సినిమా నుంచి రాబోయే కంటెంట్ కూడా మిమ్మల్ని ఇలాగే ఎగ్జైట్ చేస్తుంది. అన్నారు.

డైరెక్టర్ రవి నంబూరి మాట్లాడుతూ – ఈ వేదిక మీద మాట్లాడాలంటే భయమేస్తుంది. ఇంతమంది మ్యూజిక్ డైరెక్టర్స్ ను చూస్తుంటే ఈ వేదిక ఒక మ్యూజిక్ యాప్ లా అనిపిస్తోంది. వదలనే పాట నా కెరీర్ లో బెస్ట్ సాంగ్ గా మిగిలిపోతుంది. మణిగారికి, అనంత శ్రీరామ్ గారికి థ్యాంక్స్. నా ప్రొడ్యూసర్స్ రాజేశ్, ఎస్ కే ఎన్ గారికి థ్యాంక్స్ చెబుతున్నా. అన్నారు.

కో ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ – చెన్నై లవ్ స్టోరీ సినిమా ఈ ఏడాది బిగ్గెస్ట్ బస్టర్ లవ్ స్టోరీ మూవీ అవుతుంది. వంద కోట్లకు పైగా కలెక్ట్ చేస్తుంది. అప్పటిదాకా ఆడియెన్స్ ఈ చిత్రాన్ని వదలరు. అన్నారు.

హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ మాట్లాడుతూ – నేను సింగర్ కావాలని ప్రయత్నించాను. ఏ కాంపిటేషన్ కు వెళ్లినా మణిశర్మ గారి పాటలు పాడాను. అలా ఆయన నన్ను కొత్త సింగర్ గా ఇన్స్ పైర్ చేశారు. ఇప్పుడు ఆయన మ్యూజిక్ చేస్తున్న సినిమాలో హీరోయిన్ గా నటించడం గౌరవంగా భావిస్తున్నా. సంగీతానికి ప్రాధాన్యత ఉన్న చిత్రంలో చాలా ఇంపార్టెన్స్ ఉన్న పాత్రలో నటించే అవకాశం కల్పించిన ప్రొడ్యూసర్స్ రాజేశ్ గారు, ఎస్ కేఎన్ గారికి, హీరో కిరణ్ గారికి, డైరెక్టర్ రవి గారికి థ్యాంక్స్ చెబుతున్నా. ఒక మ్యూజిక్ లవర్ గా ఇంతమంది మ్యూజిక్ డైరెక్టర్స్ తో వేదిక షేర్ చేసుకోవడం చాలా హ్యాపీగా ఉంది. వదలనే పాటను మీకు హ్యాపీగా అందిస్తున్నాం. ఈ పాట ఇప్పట్లో మిమ్మల్ని వదలదు. మా చెన్నై లవ్ స్టోరీ చిత్రాన్ని ఇలాగే సపోర్ట్ చేస్తూ ఉండండి. అన్నారు.

ప్రొడ్యూసర్ సాయి రాజేశ్ మాట్లాడుతూ – మణిశర్మ గారి కోసం ఇంతమంది మ్యూజిక్ డైరెక్టర్స్ మా ఈవెంట్ కు వచ్చారు. వీళ్లలో ప్రతి ఒక్కరితో నేను వర్క్ చేసే అవకాశం రావాలని కోరుకుంటున్నా. మణిశర్మ గారు అప్పటికి ఇప్పటికి ఎప్పటికీ లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్, బిజీయెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్. ఆయనను కలిసినప్పుడు ఈ సినిమాలో అన్ని పాటలు మెలొడీస్ కావాలని చెప్పాను. ఇటీవల కాలంలో ఆయన ఒక సినిమా అన్ని మెలొడీ సాంగ్స్ ఇవ్వలేదు. ఆయన నుంచి మెలొడీ సాంగ్స్ మిస్ అవుతున్నాం. అందుకే చెన్నై లవ్ స్టోరీ సినిమాలోని ఏడు పాటలు మెలొడీస్ కావాలని అడిగాను. అలా మేము ఆయనను రిక్వెస్ట్ చేసి చేయించుకున్న చిత్రమిది. వదలనే పాట ఇంత బాగుందంటే క్రెడిట్ మణిగారితో పాటు అనంత శ్రీరామ్ గారికి, మా డైరెక్టర్ రవికి ఇవ్వాలి. హార్ట్ బ్రేకింగ్ సిచ్యువేషన్ లో ఈ సాంగ్ వస్తుంది. ఆ సందర్భానికి ముందు లిరిక్ రాసి, రవికి వినిపిస్తే, రవి నంబూరి డిఫరెంట్ అప్రోచ్ తో పాట రూపొందించారు. ఇలాంటి పాట తీసుకోవడానికి డైరెక్టర్ కు గట్స్ ఉండాలి. మణిగారు క ఇంటర్వ్యూలో చెప్పారు కొన్ని పాటలు ఇన్ స్టంట్ గా నచ్చుతాయి. మరికొన్ని నెమ్మదిగా ఆదరణ పొందుతాయి. అలాంటి పాటలు చిరకాలం మనసులో నిలిచిపోతాయి. వదలనే అలాంటి సాంగ్. ఇది మణిసార్ క్లాసిక్స్ లో ఒక టాప్ సాంగ్ లా ఉంటుంది. మూవీ రిలీజ్ అయ్యాక ఈ పాట మిమ్మల్ని వదలదు. ఇంటర్వెల్ ముందు, తర్వాత, సినిమా అంతా ఈ పాట ట్రావెల్ అవుతుంది. సినిమా రిలీజ్ అయ్యాక ఒక గొప్ప పాటగా నిలిచిపోతుంది. కిరణ్ గారు ఈ పాటలో అద్భుతంగా పర్ ఫార్మ్ చేశారు. ఈ లిరికల్ సాంగ్ లో ఆయన పర్ ఫార్మెన్స్ రివీల్ చేయొద్దని, అది బిగ్ స్క్రీన్ మీదే సినిమాలో ఆడియెన్స్ చూడాలని జాగ్రత్తగా ఎడిట్ చేశాం. ఈ మూవీ యాక్సెప్ట్ చేసినందుకు, ఈ పాత్రకు ప్రాణం పోసినందుకు కిరణ్ గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. శ్రీ గౌరి ప్రియ ఈ సినిమా కోసం ప్రాణం పెట్టింది. ఆమె క్యారెక్టర్ చుట్టూనే ఈ మూవీ రన్ అవుతుంటుంది. ఆమె తెలుగమ్మాయి. మంచి సింగర్ కూడా. ఈ సినిమా అందరి మనసులు గెలవాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ – చెన్నై లవ్ స్టోరీ గురించి లాస్ట్ టైమ్ చెప్పాను. నేను కూడా మీలాగే సినిమా కోసం వేచి చూస్తున్నా. త్వరగా సినిమా రిలీజ్ చేయమని మా ప్రొడ్యూసర్స్ ను అడుగుతున్నా. ఈ సినిమా ఎలాంటి విజయం అందించబోతుందో మాకు తెలుసు. వదలనే పాట గురించి చెప్పాలంటే..ఈ పాట పిక్చరైజేషన్ పాండిచ్చేరిలో చేశాం. ఒక బ్యూటిఫుల్ టెంపుల్ దగ్గర డైరెక్టర్ రవి నాకు, గౌరికి సీన్ చెప్పారు. ఆ సీన్ చెబుతున్నప్పుడు నాకు, రవికి, గౌరికి కళ్లు చెమర్చాయి. అంత ఎమోషనల్ అయ్యాం. ఈ పాటలో ఫస్ట్ వచ్చిన ఆ సీన్ విజువల్ తెలుగు సినిమాల్లో ఒక ఐకానిక్ సీన్ గా మిగిలిపోతుంది. మణిగారికి ఎంత థ్యాంక్స్ చెప్పినా తక్కువే. గురుతుందా, వదలనే, రాబోయో సాంగ్..ఇలా అన్ని సాంగ్స్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు. ఇప్పుడు లిరికల్ గా మీకు ఎంత నచ్చుతుందో సినిమా చూసి బయటకు వచ్చాక అంతకంటే ఎక్కువగా వదలనే సాంగ్ నచ్చుతుంది. చెన్నై లవ్ స్టోరీ సినిమా చూసి బయటకు వచ్చాక ఈ పాట హాంట్ చేస్తూనే ఉంటుంది. వదలనే సాంగ్ విన్నప్పుడు ఎలా ఎగ్జైట్ అయ్యానో ఇప్పుడు కూడా అదే ఫీల్ కలుగుతోంది. ఈ పాటను మీరంతా ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

నటీనటులు – కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ, తదితరులు

# ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్' మూవీ నుండి 'ప్రియసఖి' సాంగ్ రిలీజ్




'ఎపిక్ ? ఫస్ట్ సెమిస్టర్' చిత్ర బృందం తాజాగా రెండవ గీతం 'ప్రియసఖి'ని విడుదల చేసింది. ఈ పాట తన భావోద్వేగ లోతు, హాయినిచ్చే అనుభూతితో ఇప్పటికే ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటోంది. ప్రేమ అనే భావన చుట్టూ అల్లుకున్న ఈ పాట, ఒక యువకుడు తనకు ఎంతో ప్రత్యేకమైన వ్యక్తి పట్ల మనసులో దాచుకున్న మౌన భావాలను, ఆరాధనను, అనురాగాన్ని అందంగా ఆవిష్కరించింది.

గేయ రచయిత సురేష్ బనిశెట్టి అందించిన సాహిత్యం సరళంగా ఉంటూనే, హృదయానికి హత్తుకునేలా ఉంది. ప్రతి పదం పాట భావానికి అద్భుతంగా సరిపోతూ, శ్రోతలను తక్షణమే ఆకట్టుకుంటుంది. ఈ స్వరకల్పనకు ప్రాణం పోస్తూ, గాయకుడు కె.ఎస్. హరిశంకర్ తన మృదువైన, భావయుక్తమైన గాత్రంతో మంత్రముగ్ధులను చేశారు.

సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ సరికొత్తగా, ప్రశాంతంగా, భావోద్వేగభరితంగా ఉండే ఒక బాణీని సృష్టించి మరోసారి తన ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ పాటలో వాద్య సంగీతం మృదువుగా సాగుతూ, గాత్రాన్ని మించిపోకుండా భావాన్ని మరింత మెరుగుపరిచింది. ఈ పాట ఒక ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగిస్తూనే, తెలియని భావోద్వేగాన్ని మిగులుస్తుంది. అందుకే ఈ గీతం ఒకసారి వింటే మళ్ళీ మళ్ళీ వినాలనిపించేలా ఉంది.

లండన్ నేపథ్యంతో చిత్రీకరించిన 'ప్రియసఖి' పాట దృశ్యపరంగా అద్భుతంగా ఉంది. ఆ సుందరమైన దృశ్యాలు పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చాయి. నాయకానాయికలు ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య మధ్య కనిపించిన కెమిస్ట్రీ మరోసారి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'బేబీ' తర్వాత అత్యంత ప్రేమించబడిన వెండితెర యువ జంటలలో ఒకటిగా వారు ఎందుకు నిలిచారో, ఈ పాట మరోసారి గుర్తు చేస్తోంది.

'90బ' వెబ్ సిరీస్ తో ఆకట్టుకొని, వెండితెరకు దర్శకుడిగా పరిచయమవుతున్న ఆదిత్య హాసన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ సినిమా 2026 జూలైలో థియేటర్లలో అడుగు పెట్టనుంది.

'ప్రియసఖి' పాటతో ఈ చిత్రం భావోద్వేగం, అమాయకత్వం, హృద్యమైన క్షణాలతో నిండిన ఒక అందమైన ప్రేమకథను అందిస్తుందని హామీ ఇస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన విశేషాలు త్వరలో వెలువడనున్నాయి.

# 150 మిలియన్+ వ్యూస్ తో రికార్డ్ క్రియేట్ చేసిన ది ప్యారడైజ్ 'ఆయా షేర్' సాంగ్



నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో భారీ విజయాన్ని అందుకున్న 'దసరా' తర్వాత తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'ది ప్యారడైజ్'. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్ర సంగీత ప్రయాణానికి శ్రీకారం చుట్టిన తొలి సింగిల్ 'ఆయా షేర్' విడుదలైనప్పటి నుంచి సంచలనాలు సృష్టిస్తోంది.

తాజాగా ఈ పాట తెలుగు వెర్షన్‌లోనే 150 మిలియన్ వ్యూస్, 1.6 మిలియన్ లైక్స్ సాధించి నాని కెరీర్‌లోనే అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. విడుదలైన క్షణం నుంచే సోషల్ మీడియా, కాలేజ్ ఫెస్ట్స్, పబ్లిక్ ఈవెంట్స్, డ్యాన్స్ స్టేజీలను షేక్ చేస్తూ ఈ పాట ఒక కల్చరల్ ఫెనామెనన్‌గా మారింది.

శ్రీకాంత్ ఓదెల సృష్టించిన రఫ్ అండ్ రస్టిక్ ప్రపంచం, నాని పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో అద్భుతంగా ఆకట్టుకున్నాయి. ఎర్తీ విజువల్స్, రగ్గడ్ టోన్, నాని మాస్ డ్యాన్స్ మూవ్స్ పాట ఇంపాక్ట్ ని మరింత పెంచాయి.

రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ తన ట్రేడ్‌మార్క్ ఎనర్జిటిక్ బీట్స్‌తో పాటను మరో స్థాయికి తీసుకెళ్లగా, కాసర్ల శ్యామ్ అందించిన సాహిత్యం పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జంగిరెడ్డి, అర్జున్ చాందీ తమ డైనమిక్ వోకల్స్‌తో పాటకు మరింత జోష్‌ను జోడించారు.

ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న 'ది ప్యారడైజ్', ఇప్పటికే 'ఆయా షేర్'తో కొత్త రికార్డులు సృష్టిస్తూ అంచనాలను పెంచింది . నాని ? శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్ బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం సృష్టించబోతుంది.

# శాశ్వత పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తాం

## గోదావరి ముంపు బాధితులను ఆదుకోవాలి

## బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు

**ఏటూరునాగారం: డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 26 2026** మంగళవారం మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటూరునాగారం మండలంలోని ముళ్లకట్ట నుంచి రామన్నగూడెం వరకు ఉన్న కోట్లాది రూపాయలు విలువ చేసే వ్యవసాయ భూములు గోదావరి నీటి గర్భంలో కలిసి పోతుందన్నారు. ప్రతి వర్షాకాలంలో నీటి వరద వల్ల వేలాది మంది రైతులు వ్యవసాయాన్ని కోల్పోవడంతో పాటు వారి విలువైన భూములు నీటిలో కలిసిపోవడం జరుగుతుందన్నారు. గోదావరి వరదకు ప్రతి ఏటా మట్టి ఒర్లిపోయి వ్యవసాయ బోర్లు సైతం కాలగర్భంలో కలిసిపోవడం బాదాకరం అన్నారు.

పాద యాత్ర చేపడుతాం

గోదావరి నది ప్రహావానికి ఒర్లిపోతున్న వ్యవసాయ భూముల రక్షణ కోసం ముళ్ల కట్ట నుంచి రామన్నగూడెం వరకు పాద యాత్ర చేపడుతామని లక్ష్మీనర్సింహరావు అన్నారు . భూముల రక్షణ కోసం కాంక్రీట్ వాల్ నిర్మించాలని రైతులతో కలిసి పోరాటాన్ని



మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే ఏటూరునాగారం నుంచి హైదరాబాద్ వరకు కూడా పాదయాత్ర చేసేందుకు వెనుకాడబోమన్నారు. జూన్ మాసంలో అనేక ఉద్యమాలకు కార్యచరణ చేపడుతామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి వరదకు కోల్పోత్తున్న భూములకు రక్షణ కల్పించాలని, లేని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉద్యమాలతోనే సమాధానం చెబుతామన్నారు. రైతుల కష్టాలు రైతు బిడ్డగా నాకు తెలుసునని, వేలాది ఎకరాలు భూమి గోదావరిలో కలిసిపోతున్నా ఇరిగేషన్‌శాఖ, ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అసవరం అయితే మంత్రి సీతక్కను కలిసి సమస్యను వివరించుతామన్నారు. రైతుల కోసం ఎలాంటి బేషాజాలకు పోయేది లేదని, సమస్య పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతులు ఎగ్గడి కోటయ్య, సాయిని మహేష్, అల్లి చిట్టి, బీఆర్ఎస్ నాయకులు వలిబాబా, యలవర్తి శ్రీనివాస్, కావిరి చిన్ని కృష్ణ, తాడూరి రఘు, తాటి కృష్ణ, కూనూరు అశోక్, దడిగల సమ్మయ్య, తుమ్మ మల్లారెడ్డి, గడదాసు సునీల్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన మేఘాలయ ఇండియన్ ఇన్స్టిట్యూట్ మేనేజ్మెంట్




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 26 2026** ములుగు ప్రాచీన ములుగు జిల్లాలోని పాలంపేట గ్రామంలో కాకతీయుల నిర్మించబడిన రామప్ప దేవాలయం లో కొలువై ఉన్న పరమశివుని రూపమైన శివలింగాన్ని దర్శించుకున్న భారత ఇన్స్టిట్యూట్ మేనేజ్మెంట్ టీం సభ్యులు మంగళవారం దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు తరువాత రామప్ప దేవాలయంపై నిర్మించన రాత్రి పై చేక్కిన శిల్పాల గురించి తెలుసుకుంటూ గత కాకతీయుల చరిత్రను గుర్తు చేసే విధంగా అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు టూరిజం గైడ్ తడబోయిన వెంకటేష్ రామప్ప చరిత్రను క్లుప్తంగా వివరించారు

# బుట్టాయిగూడెంలో ఉపాధి హామీ ద్వారా వచ్చిన చెరువును ప్రారంభించిన సర్పంచ్



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి :26:05:2026**కన్నాయిగూడెం కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెంలో సర్పంచ్ జాడి రాంబాబు వార్డు సభ్యులతో కలిసి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సందర్శించి ఎఫ్ఏ నారాయణతో మాట్లాడుతు ఉష్ణగ్రతలు ఎక్కువగా ఉండడం వలన ఎండలు మండుతున్న సందర్భంగా కూలీలకు అన్ని రకాల సధుపాయలు త్రాగునీరు గ్లూకోస్ వంటివి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచి కూలీలకు ఎటువంటి ఇబ్బంది కాకుండా చూసి ప్రభుత్వ పద్ధతి ప్రకారం పని చేపించి కూలీలకు చెల్లించే వేతనం సక్రమంగా పడేలా చూడాలని కోరి ఉపాధి హామీ పనులు జరుగుతున్న పులషా కుంట, అసరేల్లీ సమ్మయ్య కుంటలను కూడా సందర్శించడం జరిగింది ...

అదే విధంగా ఎన్ఆర్ఈజీఏ ద్వారా వచ్చిన నూతన చెరువు( బావి బొంద ) అనే ప్రదేశంలో నూతన చెరువు నిర్మాణం కోసం ముగ్గు పోసి మరియు అక్కడే చేపల చెరువు కూడా సంక్షేన్ కావడం తో మరి కొద్దీ రోజుల్లో చెరువులో చేపలు వేస్తాం అని తెలియజేసి టెంకాయ కొట్టి చెరువులను ప్రారంభించారుబుట్టాయిగూడెం అన్ని రంగలుగా సీసీ రోడ్స్ కానీ కాలువలు, డ్రైనేజ్ త్రాగునీరు సమస్య దేవాలయల అభివృద్ధికై ఇంకా ఎటువంటి సమస్య ఉన్నా బుట్టాయిగూడెం గ్రామాన్ని అభివృద్ధి చేయడం నా బాధ్యత అని సర్పంచ్ ప్రజలకు తెలియజేసారు....

ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్స్ సునార్కని శ్రీరాములు, గాందేర్ల సమ్మయ్య, కుమ్మరి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ట్రాక్టర్ ఢీకొని విద్యుత్ స్థంభం ధ్వంసం ,ఒకరికి గాయాలు

వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకు ముందున్న విద్యుత్ స్తంభానికి కట్టల లోడుతో వస్తున్న ఓ ట్రాక్టర్ తగలడంతో సిమెంట్ స్తంభం ఒక్కసారిగా విరిగి కింద పడింది. దీంతో విద్యుత్ సరఫరా జరగడంతో ఆగి ఉన్న ఒక స్కూటీ పై ఇట్టి స్తంభం పడడంతో స్కూటీ ధ్వంసం అయింది. ఒకరికి చిన్న గాయాలయ్యాయి దీంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తుల పేర్కొన్నారు

# జిల్లా అభివృద్ధిలో ఆర్‌డీఓ వెంకటేష్ సేవలు ప్రశంసనీయం

## మేడారం మహాజాతర విజయవంతంలో కీలక పాత్ర
## సమర్థవంతమైన సేవలకు ఘన సత్కారం
## జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 26 2026 ములుగు**ములుగు జిల్లా అభివృద్ధిలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వెంకటేష్ సేవలు ప్రశంసనీయమని, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతర విజయవంతం కావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.

ములుగు జిల్లాలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వెంకటేష్‌కు మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆర్‌డీఓ వెంకటేష్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌డీఓ వెంకటేష్ జిల్లాలో తన విధుల కాలంలో సమర్థవంతమైన పరిపాలన అందించారని ప్రశంసించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేశారని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు, రెవెన్యూ పరిపాలన, మేడారం మహాజాతర నిర్వహణ సమయంలో సమన్వయంతో వ్యవహరించి ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని, తన పనితీరుతో సహచర అధికారుల అభిమానాన్ని సంపాదించుకున్నారని అన్నారు.

జిల్లా అభివృద్ధికి ఆయన అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. కొత్త స్థానంలో కూడా ఇదే నిబద్ధత, అంకితభావంతో పనిచేసి మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లు మాట్లాడుతూ ఆర్‌డీఓ వెంకటేష్ విధి నిర్వహణలో నియమనిబద్ధత, క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహించారని తెలిపారు. రామచంద్రపూర్ భూముల రీసర్వేలో తనకంటూ ప్రత్యేక ముద్రను సంపాదించుకున్నారని, జూనియర్ అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. మేడారం మహాజాతరలో ప్రోటోకాల్ విధుల్లో సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు. వివిధ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించడంలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు.

బదిలీపై వెళ్తున్న ఆర్‌డీఓ వెంకటేష్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో పనిచేసిన అనుభవం తనకు ఎంతో ప్రత్యేకమని అన్నారు. జిల్లా అధికారుల సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం లభించిందని తెలిపారు. అందరి సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు. జిల్లాలో పనిచేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. మేడారం మహాజాతరలో విధులు నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన స్థానిక మంత్రి అనసూయ సీతక్కకు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు, అన్ని మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీఓలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మళ్లీ అవకాశం లభిస్తే ములుగు జిల్లాలో సేవలందించడానికి సిద్ధంగా ఉంటానని తెలిపారు. అనంతరం ఆర్‌డీఓ వెంకటేష్‌ను జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా అధికారులు శాలువాలతో ఘనంగా

# బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన సదస్సు

## అందరి సహకారంతో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి
## జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 26 2026 ములుగు**మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లాలోని ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాలకు చెందిన వివాహాలు నిర్వహించే పురోహితులు, ఖాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, బ్యాండ్ మేళం నిర్వాహకులకు బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అవగాహన కార్యక్రమం బుధవారం, తేదీ 27.05.2026న ఉదయం 11 గంటలకు ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాలకు చెందిన వివిధ మతాల మత పెద్దలు, వివాహాలు నిర్వహించే వ్యక్తులు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, బ్యాండ్ మేళం నిర్వాహకులు తదితరులు తప్పనిసరిగా ఈ అవగాహన సదస్సులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక,ఆరోగ్యపరమైన ప్రభావాలపై పూర్తి



అవగాహన పొందడంతో పాటు ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా సంక్షేమ అధికారిణి ఆ ప్రకటనలో కోరారు.

# అర్హులైన ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే అడ్మిషన్ పొందే విద్యను అభ్యసించాలి....




బడిబాట కార్యక్రమంలో భాగంగానంది వడ్డేమాన్ గ్రామంలో మంగళవారం నాడు బడిబాట కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు కలిసి నిర్వహించారు. మంగళవారం గ్రామ సంత ఉన్నందున అక్కడికి వెళ్లి రచ్చ కట్ట వేదికగా ప్రభుత్వ పాఠశా లలో కల్పిస్తున్నటువంటి వసతులు సౌకర్యాలను గ్రామస్తులకు వివరించి గ్రామంలో ఉన్న పిల్లలను చేర్పించి మెరుగైన విద్యను పొందాలని తల్లిదండ్రులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో అన్ని విధాల శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని,తద్వారా మెరుగైన విద్య వారు విద్యార్థులకు బోధిస్తారని తెలిపారు. అర్హులైన ప్రతి విద్యార్థి అడ్మిషన్ పొంది విద్యను ఆవసించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. మురళీమోహన్ ఆచార్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగరాజు ఉపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి,కృష్ణ కుమార్,హుస్సేన్, సతీష్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నేనావత్ హనుమంతు నాయక్ ను ఘనంగా సన్మానించిన బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి. ప్రజాబలం పేపర్ రిపోర్టర్ నరేష్ మే 26**రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి గోపనపల్లి తండాకు చెందిన నేనావత్ హనుమంతు నాయక్ బిజెపి పార్టీ రాష్ట్ర ఎస్టీ మోర్చా బంజారా సమితి ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా వారికి ఘనంగా సన్మానించిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ హనుమంతు నాయక్ ఎస్సీలకు సామాజికంగా రాజకీయంగా విద్యా ఉద్యోగ రంగాలలోబ అవకాశాలు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం నుండి సబ్సిడీల ద్వారా విద్యాపరంగా సహకరించే విధంగా చర్యలు తీసుకోవాలని, పార్టీకి పనిచేస్తూ మునుముందు ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది. అలాగే నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, కే నరసింహ యాదవ్, యువజన విభాగం నాయకులు డీజే భవన్, అసోసియేషన్ కాలనీ పెద్దలు మహిళా సంఘాలు యువజన నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నేనావత్ హనుమంతు నాయక్ మాట్లాడుతూ ఎస్టీల సమస్యలపై నిరంతరం పోరాడుతానని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని గిరిజనులకు అందించేలా చర్యలు చేపడతానని తెలిపారు. ఎస్టి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికచేసిన బిజెపి నాయకులకు ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు.

## అగ్నిప్రమాదంలో కాలిపోయిన వరి ధాన్యం బస్తాలను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**ఏటూర్ నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 26 2026** మంత్రివర్యులు సీతక్క గారి ఆదేశాలమేరకు, మండల నాయకులు చిటమట రఘు గారి ఆధ్వర్యంలో...లి బిఏటూరునాగారం మండలం, షాపెల్లి గ్రామంలో పంట పొలాల్లో మంట పెట్టడం ఎరగడిపడి అగ్నిప్రమాదం సంభవించి, రైతులు ఎంతో శ్రమించి పండించిన వరి ధాన్యం బస్తాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనతో రైతులకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. కొద్ది క్షణాల్లోనే మంటలు వ్యాపించి ధాన్యం బస్తాలు పూర్తిగా కాలిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



రైతుల కష్టం ఒక్కసారిగా బూడిదైపోవడం బాధాకరమని స్థానికులు, కాంగ్రెస్ నాయకులు అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పొలాల వద్ద జాగ్రత్తలు పాటించాలని, సంబంధిత అధికారులకు తెలియజేశారు

అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామ్ దేని రాజు ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, ఉప సర్పంచ్ నర్సింగరావు,గొంది గౌరక్క, జరపుల అమృత,మొగలయ్య, మాదరి రాజు, కోమిరే రాములు,సుదర్శన్, నారాయణ, సమ్మయ్య,వెంకటేష్,సుధాకర్,జశీ సమ్మక్క శ్రావణి,సమ్మక్క, సరళ,గొంది గౌరక్క, చిలుక, జరుపుల అమృత, ఎం రాణి తదితరులు పాల్గొన్నారు...

## మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవతో అందోల్ నియోజకవర్గానికి భారీ వరం




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 26 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :**జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అభివృద్ధికి,తెలంగాణ ప్రభుత్వం రూ. 57.50 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేసిందిఈ నిధులతో – ఆధునిక అకాడెమిక్ భవనాలబాలుర ఢ బాలికల హాస్టళ్లు,గెస్ట్ హౌస్ సదుపాయాలు,శాశ్వత క్యాంపస్ అభివృద్ధి, పనులు చేపట్టనున్నారు,ఆందోల్ నియోజకవర్గాన్ని విద్యా, వైద్య,రంగాలలఅగ్రగామిగా తీర్చిదిద్దేందుకురాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,నిరంతరంకృషి చేస్తున్నారు. విద్యార్థులకు ఉత్తమ మౌలిక వసతులు, నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ నిర్ణయం అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుంది. విద్యాభివృద్ధే యువత భవిష్యత్తుకు బలమైన పునాది,అనే సంకల్పంతో ముందుకు సాగుతున్న తెలంగాణ ప్రభుత్వం.

## ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి భవనాలు

### (సి.హెచ్.ప్రతాప్)

తెలంగాణలో మహిళల ఆర్థిక స్వావలంబనకు నూతన దిశానిర్దేశం చేస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల మహిళల ప్రగతికి శాశ్వత వేదికలుగా నిలవనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు, నైపుణ్య శిక్షణ, సమావేశాలు, వ్యాపార ప్రణాళికల రూపకల్పన, విక్రయాల అనుసంధానం వంటి బహుముఖ అవసరాలకు ఈ భవనాలు కేంద్రాలుగా సేవలందిస్తాయి. రాష్ట్రంలోని 22 జిల్లాల్లో ఈ భవనాల నిర్మాణం కోసం రూ. 110 కోట్లు కేటాయించడం మహిళా సాధికారత సాధనలో ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని స్పష్టం చేస్తోంది.

మహిళలు కేవలం పొదుపు సంఘాల నిర్వహణకే పరిమితం కాకుండా, సమాజ ఆర్థిక వ్యవస్థలో క్రియాశీల భాగస్వాములుగా ఎదిగేందుకు ఈ కేంద్రాలు తోడ్పడతాయి. వ్యాపార ఆలోచనలను పంచుకోవడానికి, సమూహాలుగా చర్చించి నిర్ణయాలు తీసుకోవడానికి, నూతన సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ పొందడానికి, స్థానిక ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ వసతులను అన్వేషించడానికి ఇవి అనువైన వేదికలను కల్పిస్తాయి. ముఖ్యంగా చిన్నతరహా పరిశ్రమలు, గృహ పరిశ్రమలు, ఆహార శుద్ధి రంగం, హస్తకళలు, వస్త్రోత్పత్తి వంటి రంగాల్లో స్వయం ఉపాధి సాధించాలనుకునే మహిళలకు ఇవి అపారమైన ప్రోత్సాహాన్ని అందిస్తాయి.

ఈ భవనాలు కేవలం భౌతిక నిర్మాణాలకే పరిమితం కాకుండా, అత్యాధునిక వసతులతో డిజిటల్ సేవా కేంద్రాలుగా రూపుదిద్దుకుంటున్నాయి. విశాలమైన సమావేశ మందిరాలు, శిక్షణ గదులు, డిజిటల్ సదుపాయాలు, సమాచార కేంద్రాల ద్వారా మహిళలు తమ వ్యాపార నమూనాలను మరింత పకడ్బందీగా రూపొందించుకోవచ్చు. బ్యాంకు రుణాల లభ్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ చెల్లింపుల అవగాహన, వివిధ ప్రభుత్వ పథకాల సమాచారం వంటి సేవలన్నీ ఒకే చోట లభించడం వల్ల మహిళల్లో వ్యవస్థాపక నైపుణ్యాలు, నిర్ణయాత్మక శక్తి మెరుగవుతాయి.

తెలంగాణలో మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున బ్యాంక్ లింకేజీ రుణాలు, రవాణా రంగంలో అవకాశాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతలు వంటి ఎన్నో ఆర్థిక ఉత్పాదక కార్యక్రమాలు ఇప్పటికే అమలవుతున్నాయి. ఈ తరుణంలో ఇందిరా మహిళా శక్తి భవనాల ఏర్పాటు స్థానిక మహిళల మధ్య పరస్పర అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఒకరికొకరు సహకరించుకుంటూ ఉమ్మడి వ్యాపారాలను విజయవంతంగా నిర్వహించడానికి, మార్కెట్ సవాళ్లను అధిగమించడానికి ఈ రకమైన సంస్థాగత నిర్మాణాలు ఎంతగానో దోహదపడతాయి.

మహిళా శక్తి భవనాలు తెలంగాణ మహిళల ఆర్థిక వ్యాపార ప్రణాళికలకు బలమైన పునాదిగా మారుతున్నాయి. ఇవి సాధికారతను కేవలం ఆశయాలకే పరిమితం చేయకుండా, ఆచరణాత్మక రూపంలోకి తీసుకువచ్చే శాశ్వత వ్యవస్థాగత నమూనాగా నిలుస్తాయి. మహిళల శ్రమ, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు ఈ కేంద్రాల ద్వారా మరింత విస్తరించి, కుటుంబాల జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు రాష్ట్ర సంపద సృష్టికి, సమగ్ర ఆర్థిక వృద్ధికి తోడ్పడతాయి. స్థానిక వనరుల సద్వినియోగంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణంలో ఇవి కీలక పాత్ర

## 1098కు సమాచారం ఇవ్వండి -- బాల్య వివాహాలను అరికట్టండి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 26:**ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎస్సిపీసీఆర్ కమిషన్ సభ్యులు చందన పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్య అని తెలిపారు. చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల విద్య, ఆరోగ్యం మరియు మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్న సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. బాల్య వివాహాల నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించి, గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ శారద,బాల్య వివాహాల నివారణపై ప్రతిజ్ఞ చేయించబడింది. బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు తెలిపారు. బాలికల విద్య, ఆరోగ్యం మరియు భద్రత కోసం సమాజం మొత్తం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా నిర్వహించిన ప్రతిజ్ఞలో, "నేను బాల్య వివాహాలను ప్రోత్సహించను. నా పరిసరాల్లో బాల్య వివాహాలు జరుగకుండా కృషి చేస్తాను. బాలల హక్కులను కాపాడుతూ, బాల్య వివాహ రహిత తెలంగాణ నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తాను" అని అందరూ ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యులు రామ్మోహన్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ బాగేష్‌రావు, ఆల్వాల్ మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, జిల్లా బాలరక్ష భవన్ కోఆర్డినేటర్ తిరుమల దేవి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఇంతియాజ్ రహీమ్, మండల డిప్యూటీ తహసీల్దార్ పృథ్వీ పాల్గొన్నారు. అలాగే ఐసీడీఎస్ సూపర్వైజర్లు, సఖి బృందం సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, యువజన సంఘ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తాత్కాలిక సుఖం కోసం బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు మలిగదొడ్డి పండరి నారాయణఖేడ్,బహుజన్ సమాజ్ పార్టీ నాయకుడు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 26 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** నారాయణఖేడ్ నియోజకవర్గం లో ప్రియుడుతో, కలిసి భర్తను హత్య చేసిన భార్య ఉదాంతం, సమాజాన్ని తీవ్ర కలకలం రేపిందని మలిగదొడ్డి పండరి, తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాజ్యాంగం ప్రతి ఒక్కరికి స్వేచ్ఛగా జీవించే హక్కు ఇచ్చింది, కానీ తన సుఖం కోసం ఇతరుల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదని, ఇష్టం లేకపోతే చట్ట ప్రకారం విడాకులు తీసుకోవాలి, కానీ అడ్డు తొలగించుకోవాలని హత్యలు చేయడం అత్యంత తీవ్రమైన నేరమని, చట్టం అత్యంత కఠినంగా ఉందని, యువత, విద్యార్థులు, ఇలాంటి సంఘటనలకు దూరంగా ఉండాలని తన భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, యువతకు బీఎస్పీ నాయకుడు పండరి పిలుపునిచ్చారు...

## రాష్ట్రంలో ఎబోలా కేసులు నమోదు కాలేదు

రాష్ట్రంలో ఎబోలా కేసులు నమోదు కాలేదని, ఎబోలా లక్షణాలు ఉన్న వ్యక్తులను కూడా ఇప్పటివరకు గుర్తించలేదని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఎబోలా విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోకి ఎబోలా ఎంటర్ అవకుండా ఎయిర్‌పోర్టులోనే పటిష్ట చర్యలు చేపట్టామని మంత్రి వెల్లడించారు. ప్రజారోగ్య రక్షణ కోసం అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నామని, ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఆరోగ్య వ్యవస్థ సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. ఈ మేరకు ఆఫ్రికాలోని కొన్ని దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో.. ఎబోలా నివారణ, ముందస్తు జాగ్రత్తలు, సన్నద్ధతపై మంత్రి సమీక్ష చేశారు. హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవిందర్ నాయక్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

